
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక  తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 26 ఫిబ్రవరి, 2025 | సంపుటి : 04 / సంచిక : 25/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు: సీఎం చంద్రబాబు

## వీసీలను బెదిరించారన్న వైకాపా..

# ఆధారాలివ్వాలన్న మంత్రి లోకేశ్

### శాసన మండలిలో వైకాపా, తెదేపా మధ్య వాదోపవాదాలు సాగాయి



- వీసీలను రాష్ట్ర ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించిందని వైకాపా సభ్యులు ఆరోపణ
- ఈ అంశంపై న్యాయ విచారణ జరిపించాలి
- మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా వైకాపా సభ్యులు డిమాండ్
- బెదిరింపులతోనే రాజీనామా చేసినట్లు వీసీలు లేఖల్లో పేర్కొన్నారన్నారు
- ఆయా లేఖల్లో ఏముందో దానిపైనే విచారణ జరపాలి
- మంత్రి లోకేశ్ స్పందిస్తూ ఆరోపణలు చేసేముందు ఆధారాలతో మాట్లాడాలని హితవు
- ఉత్తినే బురద చల్లొద్దని.. ఉన్న ఆధారాలు ఇస్తే విచారణ చేయిస్తాం
- 2019 నుంచి 2024 వరకు జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తాం : మంత్రి లోకేశ్

**అమరావతి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉపకులపతుల (వీసీలు) రాజీనామాల అంశంపై శాసన మండలిలో వైకాపా, తెదేపా మధ్య వాదోపవాదాలు సాగాయి. వీసీలను రాష్ట్ర ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించిందని వైకాపా సభ్యులు ఆరోపించారు. ఈ అంశంపై న్యాయ విచారణ జరిపించాలని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ సహా వైకాపా సభ్యులు డిమాండ్ చేశారు. బెదిరింపులతోనే రాజీనామా చేసినట్లు వీసీలు లేఖల్లో పేర్కొన్నారన్నారు. ఆయా లేఖల్లో ఏముందో దానిపైనే విచారణ జరపాలన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ స్పందిస్తూ ఆరోపణలు చేసేముందు ఆధారాలతో మాట్లాడాలని హితవు పలికారు. ఉత్తినే బురద చల్లొద్దని.. ఉన్న ఆధారాలు ఇస్తే విచారణ చేయిస్తామన్నారు. 2019 నుంచి 2024 వరకు జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామని చెప్పారు.



## అసెంబ్లీలో వైకాపా విధ్వంసం చూస్తే..

# వివేకా హత్య గుర్తొచ్చింది

- గవర్నర్ ప్రసంగిస్తుంటే వైకాపా నేతలు అలా ప్రవర్తించవచ్చా..?
- వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు
- ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని
- నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది
- ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో తెగువ ఉండాలి
- వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం
- మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం..
- గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది
- గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది
- మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

..2వ పేజీలో

# జోగి రమేశ్, దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లొద్దు

- నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తు బెయిల్ కోరలేదు
- ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారు
- నిందితులకు తాము తప్పు చేశామని తెలుసు
- ప్రభుత్వం మారాక తప్పు బయటపడుతుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు
- జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ సీఎం ఇంటిపై దాడి చేశారు
- మూడేళ్లుగా దర్యాప్తు జరపకుండా తాత్సారం చేశారు
- క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను పూర్తిగా ఉల్లంఘించారు
- హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు
- ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించలేదు
- వీరిద్దరూ దర్యాప్తునకు సహకరించాల్సిందే" : సుప్రీంకోర్టు ఆదేశం



..2వ పేజీలో

చంద్రబాబు నివాసం, తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైకాపా నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాష్ సహా 20 మంది దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ముగించింది. దేవినేని అవినాష్, జోగి రమేశ్ సహా 20 మందికి సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు.


# శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానము

## మహానంది - నంద్యాల జిల్లా





### తేది : 24-02-2025 నుండి 01-03-2025 వరకు

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానము



కార్యక్రమము వివరములు

| తేది: & వారము | ఉదయం | సాయంత్రం | రాత్రి |
|---|---|---|---|
| 24-02-2025 సోమ వారం | | ధ్వజారోహణం | మయూర వాహన సేవ |
| 25-02-2025 మంగళ వారము | సూర్యప్రభ వాహన సేవ | | సింహ వాహన సేవ |
| 26-02-2025 బుధ వారము | రావణ వాహన సేవ | | నంది వాహన సేవ |
| మహాశివరాత్రి : | రాత్రి గం.10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము<br>రాత్రి గం.3:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము | | |
| 27-02-2025 గురు వారం | శేష వాహన సేవ | | పుష్ప పల్లకి సేవ |
| 28-02-2025 శుక్ర వారం | అశ్వ వాహన సేవ | రథోత్సవము | పుష్పశయనోత్సవము |
| 01-03-2025 శని వారం | మహాపూర్ణాహుతి & నాగబలి పూజ | త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం | తెప్పోత్సవం |



కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము.మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుట కు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన వ థకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/ మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

**ఎన్. శ్రీనివాస రెడ్డి**

కార్యనిర్వహణాధికారి

సూర్య
బుధవారం 26 ఫిబ్రవరి, 2025

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు..

**ప్రయాగ్‌రాజ్‌లో ఏపీ మంత్రుల పరిశీలన**

**2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను**

**ఏపీ ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహించేందుకు యోచన**

**రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలోని అధికారులు**

**ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ఏర్పాట్లను అధ్యయనం**

**కుంభమేళా కమాండ్ కంట్రోల్ రూం సందర్శనం**

**స్నాన ఘాట్ల వద్ద భద్రతా పరిశీలన...**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుగానే ప్రణాళికలు వేస్తోంది. ఇందులో భాగంగా, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలోని అధికారులు ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ఏర్పాట్లను అధ్యయనం చేస్తున్నారు. ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించేందుకు మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, రాజమండ్రి మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఉదయం ప్రయాగ రాజ్ చేరుకున్నారు. అక్కడి భారీ ఏర్పాట్లను స్వయంగా పరిశీలించేందుకు ప్రత్యేక బృందంగా ఏర్పడి, వివిధ విభాగాల అధికారులతో సమావేశమయ్యారు.

**కుంభమేళా కమాండ్ కంట్రోల్ రూం సందర్శనం..** సోమవారం సాయంత్రం, మంత్రి నారాయణ బృందం కుంభమేళా అథారిటీ ఆఫీసును సందర్శించింది. ఈ సందర్భంగా కుంభమేళా ఆఫీసర్ విజయ్ కిరణ్ ఆనంద్ కుంభమేళా నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలను ఏపీ బృందానికి వివరించారు. కుంభమేళాలో జరిగే అంతర్రాష్ట్ర కదలికలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, రద్దీ నిర్వహణ, ఘాట్‌ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు, కమాండ్



కంట్రోల్ వ్యవస్థ, స్వచ్ఛత, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్ల లాంటి పలు అంశాలపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా, కుమార్య ఘాట్, త్రివేణీ సంగమం, మహాదేవి ఘాట్ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలను పరిశీలించిన ఏపీ బృందం, భవిష్యత్తులో గోదావరి పుష్కరాల్లో ఇటువంటి అధునాతన పద్ధతులను అనుసరించేందుకు చర్చించింది.

**స్నాన ఘాట్ల వద్ద భద్రతా పరిశీలన...** అనంతరం, ప్రధాన ఘాట్‌ల వద్ద భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు అందుతున్న సౌకర్యాల గురించి అక్కడి అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. కుంభమేళా సమయంలో కోట్లాదిమంది భక్తులు గంగానదిలో పవిత్ర స్నానం చేస్తారు. అందుకే, రద్దీ నియంత్రణ, ఎమర్జెన్సీ సేవలు, వరద ప్రవాహ నియంత్రణ, డిజిటల్ సర్వేల గురించి ఏపీ బృందం లోతుగా అధ్యయనం చేసింది. ఈ పర్యటన ముగిసిన తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ, "గోదావరి పుష్కరాలు కుంభమేళాకు సమానమైన వేడుక. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని, అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఏర్పాట్లు చేస్తాం" అని తెలిపారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ కంట్రోల్, కమాండ్ కంట్రోల్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లలో ఉత్తమ విధానాలను రాష్ట్రంలో అమలు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని వెల్లడించారు. గోదావరి పుష్కరాలుభవిష్యత్తు ప్రణాళిక, భక్తులకు సురక్షిత ఘాట్లు, రద్దీ నియంత్రణకు డిజిటల్ టికెటింగ్, మొబైల్ అప్లికేషన్లు.. సీసీ కెమెరాలతో పూర్తి భద్రతా పర్యవేక్షణ, వనరుల సమర్థవంతమైన వినియోగం, పర్యావరణ పరిరక్షణ చర్యలు.. లాంటి అంశాలను ఈ పరిశీలన ద్వారా రాష్ట్ర ప్రభుత్వం లోతుగా అధ్యయనం చేస్తోంది. కుంభమేళా అనుభవాన్ని ఆధారంగా చేసుకుని, గోదావరి పుష్కరాలను దేశంలోనే ఆదర్శ పుష్కరాలుగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి నారాయణ అన్నారు. 2027 గోదావరి పుష్కరాలు భక్తుల కోసం మరింత భద్రతగా, మరింత సౌకర్యంగా సాగేందుకు ప్రభుత్వం ముందస్తుగా చేపడుతున్న ఈ అధ్యయనం, రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు దోహదం చేయనుంది. ఈ పర్యటన ద్వారా ఏపీ ప్రభుత్వం పుష్కరాలను సాంకేతికంగా, నిర్వహణా పరంగా మరింత సమర్థవంతంగా చేయడానికి అవసరమైన కీలకమైన అంచనాలను సిద్ధం చేసుకుంటోంది.

# ఏపీ మిర్చి రైతులకు తీపికబురు..

**(మొదటిపేజి తరువాయి)** కేంద్రానికి లేఖ రాశారు. కేంద్ర వ్యవసాయశాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు చంద్రబాబు. ఇక్కడి రైతులు పండించిన మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాశారు చంద్రబాబు. అలాగే మిర్చి రైతుల సమస్యపై కేంద్రంతో చర్చించి, వారికి మేలు జరిగేలా చూడాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను చంద్రబాబు ఆదేశించారు. శనివారం సచివాలయంలో మిర్చి రైతుల సమస్యపై సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు సీఎం చంద్రబాబు. తాజాగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ .. కేంద్రం దగ్గర ఈ విషయాన్ని ప్రస్తావించడంతో మిర్చి రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది కేంద్ర ప్రభుత్వం.


# తెదేపా, వైకాపా సభ్యుల వాగ్వాదం..!!

**(మొదటిపేజి తరువాయి)** పెరుగుతాయని మంత్రి లోకేశ్ తెలిపారు. అయితే, 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని ముందే ఎలా చెప్పారని మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ప్రసంగంలో తప్పులు ఉంటే సరిదిద్దాలని.. అలా చేస్తే తప్పేం కాదన్నారు. గవర్నర్ ప్రసంగం ప్రతి ఇవ్వాలని మండలి ఛైర్మన్ మోషేనురాజు కోరగా.. మంత్రి అనిత తీసుకెళ్లి ఇచ్చారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని తాము చెప్పట్లేదని.. పరిశ్రమలు వచ్చిన తర్వాత రెండు, మూడేళ్లలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని లోకేశ్ బదులిచ్చారు.

## ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది

# మేం కాదు.. ప్రజలు: సీఎం చంద్రబాబు

**అమరావతి:** వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. " వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం



సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలు.. ఆ తర్వాత రూ.4వేలు చేశాం. దివ్యాంగుల పింఛన్ రూ.6వేలకు పెంచాం. మంచానికే పరిమితమైన వారికి రూ.15వేలు పింఛన్ ఇస్తున్నాం. పింఛన్ల రూపంలో ఏటా రూ.34వేల కోట్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు" అని సీఎం తెలిపారు.

## అసెంబ్లీలో వైకాపా విధ్వంసం చూస్తే..

# వివేకా హత్య గుర్తొచ్చింది

**గవర్నర్ ప్రసంగిస్తుంటే వైకాపా నేతలు అలా ప్రవర్తించవచ్చా..?**

**వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు**

**ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని**

**నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది**

**ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి**

**వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం**


**మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం..**

**గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది**

**గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది**

**మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



**అమరావతి:** అసెంబ్లీలో వైకాపా నేతల విధ్వంసం చూస్తే.. వివేకా హత్య గుర్తొచ్చిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైకాపా నేతలు అలా ప్రవర్తించవచ్చా అని ప్రశ్నించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో భాగంగా పవన్ మాట్లాడారు. "వైకాపా నేతలు గొడవలు, బూతులకు పర్యాయ పదంగా మారిపోయారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని.. నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది. ఆయనకు హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైకాపా నేతలు.. గవర్నర్‌గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా? నిన్న సభలో గొడవ జరుగుతుంటే.. వైకాపా విధ్వంస విధానాలు గుర్తొచ్చాయి. ప్రజావేదిక కూల్చివేసిన తీరు, 200 పైచిలుకు ఆలయాలు కూల్చివేత, డాక్టర్ సుధాకర్ చనిపోయిన విధానం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు, సుప్రీంకోర్టు జడ్జిపై లేఖ రాయడం, హైకోర్టు న్యాయమూర్తులపై సోషల్ మీడియాలో విమర్శలు చేయడం, పత్రికాధిపతులపై దాడులు, మడ అడవుల విధ్వంసం, చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టిన విధానం, అమరావతి రైతులను రక్తం వచ్చేట్టు కొట్టి, కేసులు పెట్టిన తీరు, తిరుపతి కల్తీ లడ్డూ ఘటనలు గుర్తొచ్చాయి. అసెంబ్లీలోనే ఈ స్థాయిలో ప్రవర్తిస్తే.. బయట కూడా ఇలాంటి గొడవలే జరుగుతాయి. ఇది మారాలి అని ప్రజలకు చెబితే.. మనల్ని అత్యధిక మెజార్టీతో ఇక్కడ కూర్చోబెట్టారు" అని పవన్ అన్నారు. "ఎన్డీఏ సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు. వైకాపా నేతల తీరుపట్ల.. గవర్నర్‌కు మేం క్షమాపణలు చెబుతున్నాం. మా తప్పు లేకున్నా గవర్నర్‌కు క్షమాపణలు చెబుతున్నాం. గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడింది. వారి హయాంలో శాంతి భద్రతలు క్షీణించాయి. ఒకే రోజు 13,326 గ్రామసభలు నిర్వహించి ప్రపంచ రికార్డు నెలకొల్పాం. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 1800 కి.మీ సీసీ రోడ్లు వేసింది. మా ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లోనే 4వేల కి.మీకు పైగా సీసీ రోడ్లు వేశాం. 22వేలకు పైగా గోకులాలు నిర్మించాం. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ నిధులు దుర్వినియోగం చేసింది. వైకాపా హయాంలో అటవీశాఖమంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకున్నారు. ఆ ఎర్రచందనం వేలం వేస్తే కర్ణాటకకు రూ.185 కోట్ల ఆదాయం వచ్చింది. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్లాట్లు వేసేందుకు సిద్ధపడింది. సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం నిలబడి ఉన్నాం. ఎన్ని ఇబ్బందులు వచ్చినా.. 15ఏళ్ల పాటు ఎన్డీయే కూటమి అధికారంలో ఉంటుంది. మేం కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్టే. మమ్మల్ని అగౌరవ పరిచేలా మాట్లాడినా కలిసే ఉంటాం. గవర్నర్ గారికి గౌరవం ఇవ్వని పార్టీ ఈ సభలోకి రాకూడదు" అని పవన్ అన్నారు.

# జోగి రమేశ్, దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లొద్దు

**నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తు బెయిల్ కోరలేదు...ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారు**

**నిందితులకు తాము తప్పు చేశామని తెలుసు...ప్రభుత్వం మారాక తప్పు బయటపడుతుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు**

**జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ సీఎం ఇంటిపై దాడి చేశారు... మూడేళ్లుగా దర్యాప్తు జరపకుండా తాత్సారం చేశారు**

**క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను పూర్తిగా ఉల్లంఘించారు...హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు**

**ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించలేదు...వీరిద్దరూ దర్యాప్తునకు సహకరించాల్సిందే" : సుప్రీంకోర్టు ఆదేశం**

**ఢిల్లీ:** చంద్రబాబు నివాసం, తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైకాపా నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాష్ సహా 20 మంది దాఖలు చేసిన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ ముగించింది. దేవినేని అవినాష్, జోగి రమేశ్ సహా 20 మందికి సర్వోన్నత న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. "నిందితులు మూడేళ్లుగా బెయిల్, ముందస్తు బెయిల్ కోరలేదు. ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారు. నిందితులకు తాము తప్పు చేశామని తెలుసు. ప్రభుత్వం మారాక తప్పు బయటపడుతుందని తెలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న మాజీ సీఎం ఇంటిపై దాడి




చేశారు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. తెదేపా కార్యాలయంపై దాడిలో దేవినేని అవినాష్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి. అవినాష్ దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదు" అని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. "మూడేళ్లుగా దర్యాప్తు జరపకుండా తాత్సారం చేశారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను పూర్తిగా ఉల్లంఘించారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు కారణాలు కనిపించలేదు. జోగి రమేశ్, దేవినేని అవినాష్ దేశం విడిచి వెళ్లొద్దు. వీరిద్దరూ దర్యాప్తునకు సహకరించాల్సిందే" అని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## వెల్లుల్లి తొక్కతో పాటు తింటే

# ఏమవుతుందో తెలుసా..?

**వెల్లుల్లి రెబ్బలు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో దాదాపు మనందరికీ తెలుసు. వెల్లుల్లిని మంచి రుచి, ఆరోగ్యం కోసం ఉపయోగిస్తారు. ఘాటైన వెల్లుల్లి లేకుండా దాదాపు ఏ వంటకం పూర్తి కాదనే చెప్పాలి. తరచూ వెల్లిని తినడం వల్ల శరీరం అనేక వ్యాధుల నుండి రక్షింపబడుతుంది. అయితే, అందరూ వెల్లుల్లి రెబ్బలను మాత్రమే ఉపయోగిస్తూ వాటి పొట్టును బయట పారేస్తుంటారు. కానీ, వెల్లుల్లితో పాటు వెల్లుల్లి పొట్టులో కూడా ఆరోగ్యానికి మేలు చేసే అనేక రకాల ఔషధ గుణాలు ఉన్నాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లి పొట్టులోని ఔషధగుణాలు, ఆరోగ్యప్రయోజనాలు తెలిస్తే అస్సలు పడేయరంటున్నారు ఆయుర్వేద నిపుణులు.**

వెల్లుల్లి తొక్కతో పాటు తినడం వల్ల మన ఆరోగ్యానికి, శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో... వెల్లుల్లి తొక్కల్లో కూడా సమాన పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల కోసం ఈ తొక్కలను తినడం చాలా అవసరం అంటున్నారు. వెల్లుల్లి తొక్కతో పాటు తినడం వల్ల మన ఆరోగ్యానికి, శరీరానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వెల్లుల్లిలో ఎన్ని పోషకాలు ఉన్నాయో... వెల్లుల్లి తొక్కల్లో కూడా సమాన పోషకాలు ఉంటాయని చెబుతున్నారు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్ల కోసం ఈ తొక్కలను తినడం చాలా



అవసరం అంటున్నారు. వెల్లుల్లి తొక్కల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల పొట్టుతో పాటు శరీరంలో చేరుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెను కాపాడతాయి. ఇది లిపిడ్ స్థాయిలను తగ్గిస్తాయి. వెల్లుల్లి తొక్కలో సల్ఫర్ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తపోటు తగ్గుతుంది. వెల్లుల్లి తొక్కల్లో విటమిన్ ఏ, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల పొట్టుతో పాటు శరీరంలో చేరుతాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెను కాపాడతాయి. ఇది లిపిడ్ స్థాయిలను తగ్గిస్తాయి. వెల్లుల్లి తొక్కలో సల్ఫర్ అధికంగా ఉంటుంది. కాబట్టి రక్తపోటు తగ్గుతుంది. వెల్లుల్లి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ శరీరంలోని హానికరమైన టాక్సిన్లు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడతాయి. వీటిని తినడం వల్ల ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలు కూడా రావని సూచిస్తున్నారు. గుండెజబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. రక్తనాళాలు బిగుసుకుపోకుండా విస్తరించేలా ఉంటాయి. దీని వల్ల హైబీపీ రాకుండా ఉంటుంది. వెల్లుల్లి తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని చెబుతున్నారు. ఇవన్నీ శరీరంలోని హానికరమైన టాక్సిన్లు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడతాయి. వీటిని తినడం వల్ల ఇన్ఫ్లమేషన్ వంటి సమస్యలు కూడా రావని సూచిస్తున్నారు. గుండెజబ్బులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. రక్తనాళాలు బిగుసుకుపోకుండా విస్తరించేలా ఉంటాయి. దీని వల్ల హైబీపీ రాకుండా ఉంటుంది. వెల్లుల్లి తినడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు వెల్లుల్లి తినాలి. వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. వెల్లుల్లి తినడం ద్వారా జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది మరియు మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణ సమస్యలు ఉన్నవారు వెల్లుల్లి తినాలి. వెల్లుల్లి తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. దీనిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ మొత్తాన్ని నియంత్రించడంలో సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు వెల్లుల్లి తొక్కను ఆహారంలో భాగంగా చేసుకోండి. దీనిలో యాంటీ మైక్రోబయాల్ గుణాలు ఉంటాయి. బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని అందిస్తాయి. జుట్టుకు మాడుకు ఇవి హాని కలగకుండా చూస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలని కోరుకునే వారు వెల్లుల్లి తొక్కను ఆహారంలో భాగంగా చేసుకోండి. దీనిలో యాంటీ మైక్రోబయాల్ గుణాలు ఉంటాయి. బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని అందిస్తాయి. జుట్టుకు మాడుకు ఇవి హాని కలగకుండా చూస్తాయి. వెల్లుల్లి తొక్కలో ఉండే ప్రోటీన్లు చర్మంలో కొలాజెన్ పెంచడానికి సహాయపడతాయి. వెల్లుల్లి తొక్కలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని పెరుగులో కలిపి ఫేస్ ప్యాక్ లా వాడడం వల్ల చర్మం యవ్వనంగా మెరిసిపోతూ ఉంటుంది. గీతలు, ముడతలు వంటివి రాకుండా ఉంటాయి. వెల్లుల్లి తొక్కలో ఉండే ప్రోటీన్లు చర్మంలో కొలాజెన్ పెంచడానికి సహాయపడతాయి. వెల్లుల్లి తొక్కలను ఎండబెట్టి పొడి చేసి ఆ పొడిని పెరుగులో కలిపి ఫేస్ ప్యాక్ లా వాడడం వల్ల చర్మం యవ్వనంగా మెరిసిపోతూ ఉంటుంది. గీతలు, ముడతలు వంటివి రాకుండా ఉంటాయి.

## అందులో 'టీ' అంటే ట్రంప్ కాదనే విషయాన్ని

# మోదీ గుర్తుచేయాలి: కాంగ్రెస్

**పరస్పర సుంకాలనేవి అంతర్జాతీయ వాణిజ్య సూత్రాలకు విరుద్ధమని, WTOలో T అంటే ట్రంప్ కాదనే విషయాన్ని తన స్నేహితుడికి గుర్తుచేయలంటూ ప్రధాని మోదీకి కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ సవాల్ విసిరారు.**

**ఢిల్లీ:** కెనడా, మెక్సికో, చైనా, భారత్ సహా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు విధిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రధాని నరేంద్ర మోదీకి సవాల్ విసిరారు. ప్రపంచ దేశాలు పరస్పర సుంకాలు విధించుకోవడం అనేది అంతర్జాతీయ వాణిజ్య సూత్రాలకు పూర్తి విరుద్ధమని అన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ లో T అంటే ట్రంప్ కాదనే విషయాన్ని మోదీ తన స్నేహితుడు ట్రంప్‌నకు గుర్తు చేయాలని సవాల్ చేశారు. అమెరికా విధిస్తున్న పరస్పర సుంకాలపై మరో కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఐదు ప్రశ్నలు వేశారు. 1.అమెరికా నుంచి దిగుమతులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో శ్రామికశక్తిలో 45.76 శాతంగా ఉన్న రైతుల ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది? 2. రైతులకు మద్దతును అందించడానికి కనీస మద్దతు ధర (MSP) చట్టబద్ధతలో మార్పులను ప్రభుత్వం ఇప్పుడైనా పరిశీలిస్తుందా? 3. అమెరికా నుంచి దిగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులకు భారత్ డంపింగ్ యార్డ్‌గా మారకుండా నిరోధించడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటోంది? 4. విదేశీ ఉత్పత్తుల నుండి పెరిగిన పోటీ కారణంగా ప్రభావితమయ్యే (ఎంఎస్ఎంఈ) MSME రంగాన్ని రక్షించడానికి ప్రభుత్వం ఎటువంటి ప్రణాళికలు చేస్తోంది? 5. భారత జీడీపీపై పరస్పర సుంకాల ప్రభావం ఏమిటి? తమ దిగుమతులపై సుంకాలు విధించే అన్ని దేశాలపై ప్రతీకార సుంకాలు (Tariffs) విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు పేర్కొన్నారు. అమెరికా దిగుమతులపై ఏ దేశాలు సుంకాలు వసూలు చేసినా తిరిగి ఆయా దేశాలపై సుంకాలు వసూలు చేస్తామని అన్నారు. అలాగని ఎక్కువ తక్కువ కాకుండా.. ఆయా దేశాలు మాకు ఎంత సుంకం విధిస్తుందో దానికి తగ్గట్లే తాము విధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇది వాణిజ్య యుద్ధం కాదని అన్నారు. ఇక, ఈ పరస్పర పన్నుల విధానంలో భారత్‌కు ఎలాంటి మినహాయింపు లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవల అమెరికా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే ఆయన ఈ విషయంపై స్పష్టతనిచ్చారు.

# పిల్లలు ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పాలి

**మండల విద్యాధికారి రామసుబ్బయ్య**

**మహానంది ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** పిల్లలు చిన్నతనం నుండే ఆరోగ్యంగా ఉండే అలవాట్లను నేర్పించాలని మండల విద్యాధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. మహానంది



మండలం ఎం తిమ్మాపురం గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ ఎఫ్ ఎల్ ఎన్ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆఖరిరోజు మండలంలోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన గర్భవతి వేడుక, అన్నప్రాసన, పోషణ వేడుక, ఫ్రీ స్కూల్ యాక్టివిటీస్, ప్రజా ఆరోగ్య కార్యక్రమం అనే ఐదు అంశాలపై తరగతులను నిర్వహించారు. గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారి కుటుంబ సభ్యులు ముందుగానే జాగ్రత్తపడి ఆసుపత్రిలో కాన్పులు అయ్యే విధంగా చర్యలు, గర్భవతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆహారం అలవాట్లు, పోషణ పెంపకంలో తీసుకోవాల్సిన అంశాలు, ప్రీస్కూల్ యాక్టివిటీస్ లో పిల్లలు ఉత్సాహంతో చదువుపట్ల శ్రద్ధతో నిర్వహించే అంశాలపై వివరించారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత ను మండలంలోని అంగన్వాడీ టీచర్లు గర్భవతి వేడుక ను నిర్వహించారు. అలాగే ఆటలు పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ కార్యక్రమాలు టీచర్ల ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి-2 నారాయణ, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, రీసెర్చ్ పర్సన్స్ బాలస్వామి , గోపాలకృష్ణ రాజశేఖర్, సిఆర్పి తిమ్మయ్య, అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలోని అర్హత కలిగిన

# రైతులకు పిఎం కిసాన్ నిధులు జమ

**వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి**

**సి.బెళగల్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** మండలంలోని బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ సహాయ సంచాలకులు సాలు రెడ్డి పొలం పిలుస్తుందని



కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది .ఈ కార్యక్రమంలో పి యం కిసాన్ సంబంధించి రైతులకు 19వ విడత నిధులు జమ అయ్యాయని పేర్కొన్నారు. సి.బెళగల్ మండలంలోని అర్హత గల రైతులకు పి యం కిసాన్ 7471 మంది రైతులకు గాను ఒక కోటి 49 లక్షల రూపాయలు జమ అయినట్లు ఏడిఎ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ మాట్లాడుతూ రబీ సీజన్లో సాగు చేసినటువంటి మినుము మరియు మొక్కజొన్నలలో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.మినుము పంటలో గూడు పురుగు నివారణకు రెండు ఎం ఎల్ నొవల్యూరాన్ లేదా వేప నూనె కషాయంతో పిచికారి చేసుకోవడం వల్ల గూడు పురుగును నివారించుకోవచ్చు అని తెలియజేశారు.అదేవిధంగా మొక్కజొన్న పంట విత్తేటప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధిని పాటించాలని రైతులకు తెలియజేశారు.రైతు సోదరులు ఇంకా ఎవరైనా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని వారు కచ్చితంగా తమ గ్రామంలోని రైతు సేవ కేంద్ర ఇన్చార్జిని సంప్రదించి రిజిస్ట్రేషన్స్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.సి బెళగల్ మండలం లో ఇప్పటివరకు 5256 రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగినది. బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో 458 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకో ఉన్నారు .ఇంకా చేసుకొని వారు త్వరగా చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో సాగుచేసినటువంటి జొన్న పంటను పరిశీలించడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది హిమబిందు మరియు విహెచ్ఏ చెంచురాజు ఎంపీఈఓ వెంకటేశ్వర్లు రైతులు శంకరన్న,రాముడు తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రులంతా రాష్ట్ర అభివృద్ధికి

# పట్టం కట్టాలి

**కొవ్వూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా రాష్ట్ర అభివృద్ధికి పట్టం కట్టి కూటమి అభ్యర్థైన పేరాబత్తుల




రాజశేఖరం గెలుపుకు కృషి చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. మరియు తాళ్ళపూడి మండలంలోని అన్నదేవరపేట గ్రామంలో ఈ రోజు ఉదయం నుండి అన్నదేవరపేట గ్రామ కూటమి నాయకులు అయ్యిన టీడీపీ, జనసేన నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓట్లను అభ్యర్ధించి, తమ ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి అభ్యర్థైన పేరాబత్తుల రాజశేఖరంపై వెయ్యాలని కోరటం జరిగింది. ఈ ప్రచారం కార్యక్రంలో టీడీపీ నాయకులు కాకర్ల సత్యేంద్ర, కూచిపూడి గణేష్, కూచిపూడి నరేంద్ర,జనసేన యూత్ లీడర్ చేవ్వూరి రాము టీడీపి యూత్ లీడర్ రేగడమిల్లి పండు టీడీపీ బిసి నాయకుడు పేరూరు రమణ ఉన్నారు.

### మున్సిపాలిటీ డైలీ వేజ్ ఉద్యోగులకు....

# నెల జీతాలు ఇచ్చేలా చూడాలి

**సిఐటియు ధర్మవరం డిమాండ్**

**ధర్మవరం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** ధర్మవరం పురపాలక సంఘం నందు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కరోనా %ఆ% అడిషనల్ వర్కర్స్ కరోనాకాలం నుంచి తక్కువ



వేతనంతో పనిచేస్తున్న మొత్తం 87 మంది కార్మికులకు డైలీ వేజ్ కింద మినిమం 15/- వేల రూపాయలకు తగ్గకుండ నెలనెలా వారికి జీతాలు ఇచ్చే విధంగా మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ఏం.బాబు. ముకుంద. లక్ష్మీ ఓబులేసు స్థానిక మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వెళ్లి అనంతరం వినతిపత్రం ఇవ్వడంజరిగింది. అందుకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా అమలు చేస్తామని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగింది. శానిటరీ ఇన్స్పెక్టర్, శామ్సన్. కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాబు కార్యదర్శి ముకుంద కోశాధికారి లక్ష్మీ ఓబులేసు. కమిటీ సభ్యులు. కరోనా%ఆ%అడిషనల్ కార్మికులు, పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి చేయూత ఇచ్చిన సంధా రాఘవ

**తారక్ చేయూత ట్రస్ట్ ద్వారా ఇంటి సరుకులు పంపిణీ**

**ధర్మవరం ఫిబ్రవరి 25 టుడే న్యూస్** పట్టణంలోని నాగులబావి వీధిలో నివాసముంటున్న మృతి చెందిన సాకే శ్రీరాములు కుటుంబానికి జీవనాధారం కష్టం కావడంతో, నాగుల బావి ప్రజలు తారక్ చేయూత ట్రస్ట్ రామాంజి కు, సభ్యులకు సమాచారాన్ని అందించారు. హుటా హుటిన తారక్ చేయూత ట్రస్ట్ వారు వారి ఇంటికి వెళ్లి సమాచారాన్ని, వారి కష్టాన్ని తెలుసుకొని ఎంతో బాధను వ్యక్తం చేశారు. షాకే శ్రీరాములు కార్పెంటర్ గా పని చేస్తూ, జీవనాన్ని కొనసాగించేవారు. హఠాత్తుగా భర్త చనిపోవడంతో కుటుంబ భారం భార్య కళ్యాణి బాధ్యత చేపట్టాల్సి వచ్చింది. భర్త చనిపోవడంతో గతంలో భార్య కూడా ఆ కాలనీలో ఇళ్లల్లో పనిచేస్తూ చేదోడు వాదోడుగా ఉండేది. భర్త చనిపోయిన తర్వాత ఎవరు కూడా ఇంటికి రానివ్వలేదు, పని కూడా ఇవ్వలేదు. దీంతో దిక్కుతోచని ఆ కుటుంబ పరిస్థితిని నాగమణి తారక్ చేయిత ట్రస్టుకు అందించడం జరిగిందని ట్రస్ట్ వారు తెలిపారు. ఈ సమాచారాన్ని పట్టణ ప్రముఖ చేనేత వ్యాపారస్తులు, టిడిపి నాయకుడు, ప్రముఖ దాత అయిన సందా రాఘవకు తారక్ చేయూత ట్రస్ట్ వారు సమాచారాన్ని అందించారు. అప్పటికప్పుడే 7వేల





రూపాయలు నగదును అందజేస్తూ, ఆ ఇంటికి నిత్యావసర సరుకులు అందజేయమని ట్రస్టుకు సందా రాఘవ తెలియజేశారు. దీంతో తారక్ చేయుత ట్రస్ట్ వారు ఆ ఇంటికి వెళ్లి సరుకులను అందజేశారు. కళ్యాణికు ముగ్గురు కుమార్తెలు, ఇందులో చివరి అమ్మాయి అయిన దుర్గ శ్రీ పూర్తిగా కళ్ళు కనబడు వు. మొదట కుమార్తె భవ్య శ్రీ ఆరవ తరగతి ప్రభుత్వ స్కూల్లో, రెండవ అమ్మాయి జయశ్రీ మూడవ తరగతి ప్రభుత్వ స్కూల్లో చదువుతోంది.కళ్యాణి మాట్లాడుతూ నా కుటుంబాన్ని ఈ విధంగా ఆదుకున్నందుకు సందా రాఘవా కు, తారక్ చేయుత ట్రస్ట్ వారికి కృతజ్ఞతలను తెలియజేశారు.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న...

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్


**పామిడి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** ఎన్నికల ప్రచారంలో చెప్పినది చెప్పినట్టుగా ఆరోగ్య బీమా పథకాన్ని ప్రతి కుటుంబంలో నలుగురు లేదా ఐదు మందికి దాదాపు 25 లక్షల



దాకా అంటే ఒక్కొక్కరికి ఐదు లక్షల చొప్పున ఆరోగ్య బీమా వర్తించే విధంగా చెప్పడం జరిగినది అందులో భాగంగానే పాము పట్టణంలో ఉన్నటువంటి జనసైనికులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు అనంతరం జనసైనికులు ఆంధ్ర ప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగినది అదేవిధంగా ఆ బిల్లును గవర్నర్ అబ్దుల్ నజీర్ అమలు చేయడం జరిగినది కావున ప్రజల ఆరోగ్యం కొరకు ఎంతో ఉన్నత స్థాయిని నియమించినందుకు పామిడి పట్టణ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జనసైనికులు సంతోషన్నీ వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వడ్డే రాము జి.కొట్టాల సూర్యనారాయణ, నక్కల రామాంజనేయులు, శరత్ కుమార్, జమీర్ రోషన్, సూర్య ప్రకాష్, ఖాజావలి, షేక్షావల్లి, జి కొట్టాల రామాంజనేయులు, వీర ప్రతాప్, రాజు, నవీను, నాగేంద్ర, తదితరులు పాల్గొనారు.

### ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులుగా

# భగత్ నందీష్ ఎన్నిక



**హిందూపురం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** ఎస్ ఫ్ ఐ జిల్లా మహాసభ లో మంగళవారం ఎస్ ఫ్ ఐ నూతన జిల్లా సహాయ కార్యదర్శిలను ఎన్నుకోవడం జరిగింది. ఇందులోభాగంగా భగత్ నదీష్ ను జిల్లా సహాయ కార్యదర్శి గా ఎన్నుకోన్నరు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పెనుకొండలో జరిగిన ఎస్ఎఫ్ఐ ఆరవ జిల్లా మహాసభలలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ లోకి హిందూపురం డివిజన్ నుండి నలుగురికి తీసుకోవడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా భగత్ నందీష్ జిల్లా కమిటీ సభ్యులుగా రాజు హిందూపురం పట్టణం. సాయిరాం చిలమత్తూరు మండలం లను ఎన్నిక చేయడం జరిగింది వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు రోజుల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి,తదితరులు పాల్గొన్నారు.

### మహాశివరాత్రి ఏర్పాట్లను

# పరిశీలించిన ఏఎస్పి జావళి

**మహానంది ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని



నంద్యాల ఏ ఎస్ మంద జావళి అన్నారు. ఈ మేరకు మహానందిలో బందోబస్తు ఏర్పాటులను మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా క్యూ ల నిర్వహణ, పార్కింగ్ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ తదితర అంశాలపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి, దేవస్థానం సిబ్బందితో చర్చించారు. మూడు రోజులు పాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కర్ణాటక తమిళనాడు నుంచి వేలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు భక్తులకు ఎలాంటి అవసరాలు కలవకుండా చర్యలు చేపడతామన్నారు. స్థానిక వ్యాపారస్తులు భక్తులకు ఇబ్బంది కలవకుండా తమ వ్యాపారాలను చేసుకోవాలని సూచించారు. మహానందిలో రెండు చోట్ల పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్సవాల్లో నిరంతర నిఘా ఉంటుందని డ్రోన్లను వినియోగించి గస్తి నిర్వహిస్తామన్నారు. ఆకతాయిల కదిలికపై నిఘా పెడదామని అల్లర్లకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉత్సవాల విజయవంతానికి భక్తుల సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహాలింగోద్భవం

**మహానంది ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మహానందిలో మంగళవారం బుధవారం రాత్రి 11:30 గంటల నుంచి లింగోద్భ వం వైభవంగా జరగనున్నది. స్వామి వారు ఉద్భవించే సమయాన శ్రీ మహానందీశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ



రుద్రాభిషేక నిర్వహించనున్నారు. వివిధ ఫల రసాలతో సుగంద్ర ద్రవ్యాలతో స్వామివారికి విశేషంగా పూజలు జరుగుతాయి. లింగోద్భవం అభిషేకం అనంతరం తెల్లవారుజామున మహానందిశ్వరునికి కళ్యాణోత్సవం నిర్వహిస్తామని వేద పండితులు రవిశంకర్ రవ్వదాన్ని తెలిపారు. వేలాది మంది భక్త జనం రాకతో ఆలయ ప్రాంగణాలు తీర్చిపోతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడు మహారాష్ట్ర నుంచి భక్తులు తరలి రానున్నారు.

### మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా

# బాధ్యతలు స్వీకరించిన జి.తరుణ్

**సి.బెళగల్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** సి బెలగల్ మండల రెవెన్యూ కార్యాలయంలో ఖాళీగా ఉన్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాధ్యతలను కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాష ఉత్తర్వుల ప్రకారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలోని రెవెన్యూ విభాగంలో గల %బా% సెక్షన్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జి తరుణ్,సి.బెళగల్ మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా నేడు కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు.



# బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి: ప్రగతిశీల విద్యార్థి సంఘం

**ధర్మవరం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** ధర్మవరం పట్టణం పిఎస్యు జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫీ ఉల్లా ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం బడ్జెట్ కేటాయించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి మహొూత్సవంలో డిమాండ్ చేశారు.సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో పిఎస్యు మూడవ రాష్ట్ర మహాసభలు సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ నుండి ఎన్జీవో వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర అధ్యక్షతన ప్రతినిధుల సభ జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా వచ్చిన జాతీయ కార్యదర్శి మహమ్మద్ షఫీ ఉల్లా ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు మహాసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేశాయని వారు పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న ఇంతవరకు విద్యార్థులకు అందాల్సినటువంటి తల్లికి వందనం స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జిలో పూర్తిస్థాయిలో అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన




జాతీయ విద్యా విధానం వల్ల ప్రభుత్వ విద్య పూర్తిగా సర్వనాశనం అయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ ఏ మూలకు సరిపోదని రాష్ట్ర ప్రభుత్వ మైన విద్యారంగానికి 30% బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చేయాలని కోరారు. అలాగే ఆర్ ఎస్ పి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమ జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి తాగు తాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు. పిఎస్యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో నిర్వహించబోయే పీజీ సెట్ ను రద్దు చేయాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం వల్ల వివిధ రాష్ట్రాలలో ఉండే యూనివర్సిటీలపై కులను కాలా రాస్తూ యుజిసికి అప్పజెప్పడం సరైన నిర్ణయం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల యూనివర్సిటీలపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్న హక్కులు కోల్పోయి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్పందించి ప్రభుత్వ విద్యను మేరుగాయ పరిచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పీఎస్సీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు దృతం చేస్తామని తెలిపారు ఈ మహాసభలలో వివిధ జిల్లాల ప్రతినిధులు చంద్ర నరసింహ నందకిషోర్ట్ సురేష్ భాస్కర్ అయ్యన్న, చైతన్య కేశవ,విద్యార్థులు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే....

# నాయకుడ్ని గెలిపించాలి

**ఎంపి కేశినేని శివనాథ్**

**ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల ప్రచారం**

**ఉపాధ్యాయులతో సమావేశమైన ఎన్డీయే నాయకులు**

**విజయవాడ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** ఏడు నెలల క్రితం ప్రజలందరీ ఓటు పవర్ తో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. మరోసారి పట్టభద్రులు ఓటు పవర్ చూపించే సమయం



ఆసన్నమైంది. సమస్యలపై పోరాటం చేసే నాయకుల్ని కాకుండా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం పశ్చిమ నియోజకవర్గంలోని విద్యాధరపురం అప్పలస్వామి క్వారీ రోడ్ లో గల కె.సి హైస్కూల్ లోని ఉపాధ్యాయులతో ఎంపి కేశినేని శివనాథ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మొదటి ప్రాధాన్యత ఓటు ఆలపాటి రాజాకి వేయాలని కోరుతూ ఓటు ఏ విధంగా వేయాలో కూడా వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి పక్షంలో వున్నప్పుడు సమస్యలపై పోరాడామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఉపాధ్యాయులు విజ్ఞతతో ఆలోచించి ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చినా అండగా నిలబడి పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే రాష్ట్రాభివృద్ధితో పాటు అమరావతి రాజధాని నిర్మాణాన్ని కూడా పరుగులు పెట్టిస్తున్నాడన్నారు. యువత భవిష్యత్తు అమరావతిరాజధాని పై ఆధారపడి వుందని అందుకోసం సీఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. పేదరికం లేని సమాజం తయారు చేయాలనేది సీఎం ఆశయమని ఇందుకోసం రాష్ట్రంలో ప్రతి కుటుంబంలో ఒకర్ని ఖచ్చితంగా ఎంటర్ ప్రెన్యూర్ చేసే విధంగా ముందుకు వెళుతున్నారన్నారు. అలాగే గత ప్రభుత్వం హాయంలో విద్యావ్యవస్థను సర్వనాశనం చేశారని, ఉపాధ్యాయులందరూ కలిసి 2024 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి తగిన బుద్ధి చెప్పారన్నారు. అదే విధంగా ఎన్డీయే కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను గెలిపించుకుని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అత్యంత సన్నిహితంగా ఉంటారని అందువల్ల ఉపాధ్యాయుల సమస్యలను వారికి వివరించడమే కాకుండా పరిష్కరించగలరని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటుగా యువత ప్రధాన సమస్య అయిన నిరుద్యోగ సమస్యను కూడా పరిష్కరించేలా ఆలపాటి రాజేంద్రప్రసాద్ కృషి చేస్తారని చెప్పారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం లో ప్రతి ఒక్కరూ భయంతో బ్రతికారని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజా ప్రభుత్వంలో ప్రజలు గుండెల మీద చేతులు వేసుకుని హాయిగా పడుకుంటున్నారన్నారు. అలాంటి నాయకుడ్ని బలపర్చి ప్రజా ప్రభుత్వం ఏర్పాడేందుకు కృషి చేసిన విద్యావేత్త మేధావి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్, కే.సి హైస్కూల్ ప్రిన్సిపల్ హర్షవర్ధన్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఫతావుల్లా , , టిడిపి రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు ఆషా,ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు,క్లస్టర్ ఇన్చార్జ్ యెదుపాటి రామయ్య, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, టిడిపి కార్పొరేటర్ రత్నకుమారి, బిజెపి కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర , టిడిపి సీనియర్ నాయకులు శివశర్మ , 44వ డివిజన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, 39వ డివిజన్ అధ్యక్షుడు రేగళ్ల లక్ష్మణరావు, డివిజన్ అధ్యక్షులు ముదిరాజ్ శివాజీ, సుబ్బయ్య, పేరం సత్యనారాయణ, పత్తి నాగేశ్వరరావు, కొనికి కొండయ్య, , ప్రసన్నలక్ష్మీ, సుఖాసి సరిత, ఎస్.కె కరీముల్లా, టిడిపి నాయకులు మైలవరపు కృష్ణ, మైలవరపు దుర్గరావు, గంగవరపు మురళీ, రేగా కాంతారావు లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### శ్రీచైతన్య హైస్కూల్లో ఘనంగా

# ముందస్తు శివరాత్రి వేడుకలు

**శివుని చిత్రాలు, పుష్పాలంకరణ**

**వేంపల్లె ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివుని చిత్రాలు, పుష్పాలంకరణలతో



పాఠశాల ప్రాంగణం అందంగా అలంకరించారు. విద్యార్థులు శివుడి వేషధారణతో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం శివుని ఆరాధనకు అంకితం చేయబడిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక అభ్యున్నతికి దోహద పడుతాయన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనల పట్ల తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులను ప్రశంసించారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా ముక్తేశ్వరపురంలో కృష్ణానది ఘాట్లలో చేసిన ఏర్పాట్లను అధికారులు మంగళవారం పరిశీలించారు.



జగ్గయ్యపేట ఎంపీడీవో నితిన్, తాసిల్దార్ మనోహర్. కృష్ణానది ఘాట్లో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం పూర్తయిందని అన్నారు. జల్లు స్నానం ఘాట్లో రక్షణగా బారికేడింగ్, దుస్తులు మార్చుకోవడానికి అనువైన ప్రదేశం, స్త్రీ పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లు, రక్షణ కోసం పడవలు ఏర్పాటు చేయడం పూర్తయిందని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాధిక సీనియర్ పంచాయతీ కార్యదర్శి ఎన్ వి నరసింహారావు ఇంకా ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### వెంకటగిరి పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి...

# గల్లా శ్రీనివాసులుని పరామర్శించిన యేమినేని

**విజయవాడ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** గుండెకు సంబంధించిన మూడు రక్త నాళాలు మూసుకుపోయి ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోడానికి తిరుపతి లోని అమర ఆసుపత్రిలో చేరిన తిరుపతి సమీపంలో ఉన్న వెంకటగిరి పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి గల్లా శ్రీనివాసులు ని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,నవ్యాంధ్ర రచయితల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి యేమినేని వెంకట రమణ మంగళవారం పరామర్శించారు. గల్లా శ్రీనివాసులు, యేమినేని వెంకట రమణ లు విజయవాడలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ మ్యుచ్యువల్లి ఎయిడెడ్ కోఆపరేటివ్ స్టోర్స్ లో ఎంప్లాయిస్ గా సుమారు 25 సంవత్సరాలు పనిచేశారు. అదే సంస్థ లో ఎంప్లాయిస్ యూనియన్ కి గల్లా శ్రీనివాసులు, వెంకట రమణ లు అధ్యక్ష కార్యదర్శులుగా ఉద్యోగుల హక్కులు కోసం ఎనలేని సేవలు అందించారు. కాలక్రమంలో గల్లా



శ్రీనివాసులు తిరుపతి సమీపంలో ఉన్న వెంకటగిరి లో స్థిరపడ్డారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరపున వెంకటగిరి పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి హోదాలో క్రియాశీలక పాత్ర పోషించిన వారిలో గల్లా శ్రీని వాసులు మొదటి వరుసలో వున్నారు. ఎలాంటి దురలవాట్లు లేని శ్రీనివాసులు గుండె సంబంధిత ఇబ్బందులు పడ్డంతో ఆయన అమరరాజా బ్యాటరీలు ఉత్పాదక సంస్థకు చెందిన అమర ఆసుపత్రిలో శస్త్ర చికిత్స నిమిత్తం జాయిన్ అయ్యారు. సమాచారం అందుకున్న యేమినేని వెంకట రమణ మంగళవారం తిరుపతి చేరుకొని గల్లా శ్రీనివాసులు ని పరామర్శించారు.కాగా గల్లా శ్రీనివాసులు కి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆ దేవుని దయవల్ల ఆయన త్వరగానే కొలుకొంటారని స్థానిక ఎమ్మెల్యే కే.రామకృష్ణ ఆకాంక్షించారు.

### పలు విభాగాలు పరిశీలించిన

# జిజిహెచ్ సూపరింటెండెంట్

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నందు సూపరిండెంట్ డాక్టర్. లావణ్య కుమారి గైనిక్ వార్డులను పరిశీలించి రోగులతో వారికి



అందుతున్న సేవలను గురించి ఆరా తీయడం జరిగినది. రోగుల పట్ల వైద్యులు మరియు సిబ్బంది ప్రవర్తన తీరు మందులు అన్ని ఇవ్వడం జరిగినదా లేదా ఆసుపత్రి నందు సేవలకు ఎవరైనా డబ్బులు అడిగినారా మరియు ఆసుపత్రిలో శానిటేషన్ సక్రమంగా ఉన్నదా లేదా ఆసుపత్రిలో పెట్టు భోజనము సరైన పరిమాణంలో ఉన్నదా లేదా మరియు దాని నాణ్యత కోసం ప్రశ్నించడం జరిగినది. మరియు లేబర్ రూమ్ వద్ద ఉన్న పేషంట్ సహాయకులతో కూడా సంభాషించడం జరిగినది. వారిని వారు అందరూ కూడా ఆసుపత్రిలో అందుతున్న సేవలపై పూర్తి సంతృప్తిని వెలిబుచ్చారు. అలాగే లాండ్రీ, మురుగు నీటి పారుదల వ్యవస్థ పరిశీలించారు. సూపర్డెంట్ వెంట డిప్యూటీ సూపర్డెంట్లు డాక్టర్ పి శ్రీనివాసన్ డాక్టర్ పి విటల్, గైనిక్ హెచ్ఓడి డా.అనురాగమయి మరియు నర్సింగ్ సూపర్డెంట్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కొరకు సూచనలు

**తాళ్ళపూడి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** ఈ నెల 27 వ తేదీన జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో డిగ్రీ చదివిన మరియు ఉద్యోగ ఉపాధ్యాయులు గృహీలు పీజీ



విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించు కొనుటకు కొన్ని సూచనలు చేస్తున్నట్లు ఏ.ఎస్. ఓ మరియు జే.ఏ.సి చైర్మన్ జోడాల వెంకట్ అన్నారు మొదట మీ పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో తెలుసుకోండి రెవెన్యూ శాఖ నుండి అందించిన ఓటరు స్లిప్లను తీసుకొని మీ పోలింగ్ కేంద్రం మరియు సీరియల్ నెంబర్ తెలుసుకోండి 27 వ తేది ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4.గంటల లోపు మీ పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి మీ పేరు చెక్ చేయించుకొని మీ ఎడమ చేయి చూపుడు వేలి మీద సిరా మార్క్ వేయించుకొని పోలింగ్ అధికారి ఇచ్చిన బ్యాలెట్ పెపర్ లో ఉన్న అభ్యర్థులు, వారి పేరు మరియు ఫోటోలు పరిశీలించి బ్యాలెట్ పేపర్ లో ఉన్న 35 మందిలో మీకు నచ్చిన వ్యక్తి పేరు ముందరగా ఉన్న ఖాళీ బాక్స్ లో 1 నెంబర్ వేయాలి ఇంకొరికి 2 ఇలా వేయాల్సి ఉంటుంది ప్రాధాన్యతా క్రమంలో 35 మందికి ఓటు వేయవచ్చు..సాదారణం గా 1 లేదా 2 అనే అంకెలను మాత్రమే వాడటం మంచిది పోలింగ్ అధికారి ఇచ్చిన పెన్నను మాత్రమే వాడాలి ? ఇది కానీ ఐ ఇలాంటి గుర్తులు వాడరాదు 1 అనే నెంబర్ మాత్రం వేసిన తర్వాత మిగతా ప్రాదాన్యత గా 2, 3 లను వాడాలి అందరికీ ఒకే నెంబర్ వాడతారు నెంబర్ ను గుండ్రంగా చుట్టరాదు ఓటరులారా జాగ్రత్తగా ఓటు ను వేయండి తప్పుగా చేయకండి అంటూ కోరారు ఈ కార్యక్రమం లో వి.ఆర్.ఓ లు విజయ, ఇబ్రహీం పాల్గొన్నారు.

### ఆప్కాస్ ను రద్దుచేసి మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్

# కార్మికులను రెగ్యులర్ చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున డిమాండ్**

**రాయదుర్గం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలనుకుంటే ముందుగా మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్



చేశారు. మంగళవారం కార్మికు లతో కలిసి ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి పోస్ట్ కార్డులను స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డులను పోస్ట్ కారు డబ్బాలో వేసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరుగు సేవల కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తుందని, ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తుందని ఆశించిన కార్మికులకు కుటుంబ ప్రభుత్వం చివరకు కార్మికులకు నిరాశ మిగిల్చిందని ఆవేదనను వ్యక్తం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడంతో కార్మికులు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. గతంలో ఇదే చంద్రబాబు ప్రభుత్వంలో 279 జీవో తీసుకొచ్చి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పజెప్పి ఎంత ఇబ్బందులకు గురి చేశారో ఒకసారి చంద్రబాబు గారు గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. 279 జీవో రద్దు కోసం గతంలో ఏరకంగా అయితే సిఐటి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలను చేసి ఆ జీవోను రద్దు చేసుకుందామో, అదేవిధంగా ఆప్కాస్ ను రద్దుచేసి మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయకపోతే దానికంటే రెండింతలుగా రాష్ట్రాప్తంగా మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సంసిద్ధం అవుతామని అవసరమైతే, కార్మికులకు నష్టం కలిగించే ఈ ఆప్కాస్ రద్దు విధానంపై చలో విజయవాడ కార్యక్రమాన్ని సైతం చేపట్టడానికి వెనకాడ బోమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారి రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన ఎంపీ పురంధేశ్వరి

**కొవ్వూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ ను కొవ్వూరులోని ఆయన కార్యాలయం నందు రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి తదితర అంశాలపై వారు చర్చించారు ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు .



# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించండి

**రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు**

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తెలిపారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖరం కు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారాలోకేష్,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాష్ట్ర అభివృద్ధి కోసం, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా 8 నెలల కాలంలో రాష్ట్రానికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని కొండబాబు వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. అనంతరం నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రాష్ట్ర ఇరవై సూత్రాల చైర్మన్

## లంక దినకర్‌ని కలిసిన జీఎం శేఖర్



**గోరంట్ల ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇరవై సూత్రాల చైర్మన్ లంకదినకర్ ను మంగళవారంఅమరావతి లోని వారి కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జి ఎం శేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అయోధ్య బాల రాముని జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వారితో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ స్వామి ,మేదర శ్రీనివాసులు,బోయ లక్ష్మీనారాయణ ముదిగుబ్బ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి పార్టీ సీనియర్ నాయకుడు మృతి

**పామిడి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** మండల పరిధిలో కట్టకిందపల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ పెద్దరేడ్డి మృతి పార్టీకి తీరనిలోటు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద రెడ్డి మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు తెదేపా నాయకులు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు ఎంతో కష్టపడడమే గాక పార్టీ కోసం త్యాగాలు కూడా చేశారు గతంలో వైస్ ఎంపీపీ రామాంజనేయులు కోసం పనిచేయడమే గాక ఆ సమయంలో ఎవరు ఎని చెప్పిన పార్టీ కోసం పని చేసారు ప్రతిపక్షంలో కూడా పార్టీ కోసం పని చేసిన కుటుంబం ఏదైనా ఉందంటే రెడ్డి కుటుంబం మాత్రమేనన్నారు ఇలాంటి నాయకుడు లేడన్న విషయం జీర్ణించుకోలేకపోతున్నామని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో కత్రిమల ప్రభాకర్ చౌదరి,కొండాపురం రంగస్వామి యాదవ్, బి మోహన్ కృష్ణ, కరూర్ శివశంకర్,మనవల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



### పోస్టల్ శాఖలో పనిచేస్తున్న

## వసంతరావు సస్పెండ్

**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** పోస్టల్ శాఖకు సరైన సమాచారం ఇవ్వకుండా మభ్యపెట్టిన , ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట బ్రాంచి పరిధిలో , పోస్ట్మాన్ గా పనిచేస్తున్న వసంతరావు సస్పెం డ్ చేయడం జరిగింది, ఎన్నికల నిబంధనలో అతిక్రమించారని, అలాగే తిరుమలగిరి గ్రామంలో పలు రకాల రాజకీయ ఘర్షణలు తదితర కేసులలో నిందితులుగా ఉండటంతో పోలీస్ శాఖ సస్పెక్టెడ్ షీట్ అనగా గ్రామములో శాంతియుత వాతావరణన్ని భగ్నం చేసే అసాంఘిక శక్తిగా మారారని, పోస్టల్ శాఖ వారి ఉత్తర సమాచారాన్ని నేరుగా పంపిణీ చేయకుండా విధులను నిర్లక్ష్యం చేయటంపై కొన్ని రకాల ఫిర్యాదులు పోస్టల్ శాఖ వారికి అందిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు ఫిర్యాదులపై పోస్టల్ శాఖ వారు విచారణ నిర్వహిస్తూ ఉన్నారు. ప్రాథమికంగా కొన్ని ఆరోపణలు నిర్ధారణ కావడంతో పోస్ట్మాన్ వసంతరావు సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను నందిగామ పోస్టల్ శాఖ ఇన్స్పెక్టర్ విష్ణు ద్వారా పోస్టులను వసంతరావుకు అందజేయడం జరిగింది.



### బాచేపల్లి నుండి బాచేపల్లి తండా వరకు

## గుంతలు మయమైన మెయిన్ రోడ్డు

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని బాచుపల్లి నుండి బాచుపల్లి తండా వరకు రోడ్లు అంతా గుంతల మయమై ఉన్నాయి చాలా రోజుల నుంచి ఈ రోడ్లన్నీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ రూట్ లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు కొన్నిసార్లు యాక్సిడెంట్ కూడా జరుగుతున్నాయి ఇప్పటికైనా అధికారులు దయవుంచి బాచేపల్లి నుండి బాచేపల్లి తండా వరకు గల రోడ్డును బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు బాచేపల్లి నుండి అహోబిలం వరకు గల ఈ రోడ్డు ఇంత అష్టమొస్తంగా ఉంది కాబట్టి ఈ రూట్ చాలా వెహికల్స్ వెళ్తూ ఉంటాయి అహోబిలం కి వెళ్లే భక్తులు ఈ మార్గం మధ్యనే వెళుతూ ఉంటారు కాబట్టి సంబంధించిన అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని ఈ రోడ్డుని బాగు చేయాలని తండా ప్రజలు మరియు బాచేపల్లి ప్రజలు కోరుకుంటున్నారు అదేవిధంగా ముఖ్యంగా చాలా చోట్ల గుంతలు ఉండడంతో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి క్రింద పడుతున్నాయి ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న మనుషులకు గాయాలు పాయలై హాస్పిటల్ పాలు అవుతున్నారు ఇవన్నీ గమనించుకున్న సంబంధించిన అధికారులు త్వరగా రోడ్లు వేయాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు.



### వ్యాపారస్తులనుండి అక్రమంగా వసూలు చేస్తున్న

## పన్నుల సంగతేంటి కమిషనర్: సిపిఐ కౌన్సిలర్ పి.సుంకయ్య

**డోన్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** సిపిఐ కౌన్సిలర్ మీడియా ద్వారా తెలిపిన వివరాల ప్రకారం డోన్ పట్టణంలో గత వైసిపి ప్రభుత్వంలో 18 కోట్లతో కూరగాయల మార్కెట్



రెండు అంతస్తులుగా నిర్మిస్తే కింది అంతస్తును వ్యాపారానికి వాడుకొని పై అంతస్తును ఖాళీగా ఉంచారని మున్సిపాలిటీ తరఫున ఆ మార్కెట్కు బ్యాంకు లోను తీసుకొని లక్షలు లక్షలు ప్రతినెల కడుతున్నారని ఇకనైనా మున్సిపల్ కమిషనర్ స్పందించి మార్కెట్ రెండో అంతస్తును కూడా పూర్తిగా వ్యాపారస్తులకు అందుబాటులోకి తీసుకురావాలని వ్యాపారస్తుల నుండి అక్రమంగా వసూలు చేస్తున్న సుంకాలను అరికట్టి రెండు నెలలు ముగుస్తున్న సుంకాల టెండర్లకు టెండర్లు కట్టే వారు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో 70 వేల జనాభా కలిగి ఉంటే మున్సిపాలిటీ తరఫున పనిచేసేందుకు దాదాపుగా 200 మంది శాంటేజరి కార్మికులు కావలసి ఉండగా 70 మంది శాంటేజ్ కార్మికులు మాత్రమే ఉన్నారని తక్షణం మిగిలిన కార్మికులను నియమించాలని లేనిపక్షంలో సిపిఐ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# ఎనిమిది జిల్లా ల్లోని వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించండి

### వీఆర్ఎస్ అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ

**గోరంట్ల ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జిఎం శేఖర్ తో కలిసి విజయవాడ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోయ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వాల్మీకి సమాజం రెండు రిజర్వేషన్లుగా కొనసాగుతున్నా రు. 5 జిల్లాల్లో ఎస్టి లగాను మరియు 8 జిల్లాల్లో బిసి లు గాను కొనసాగుతున్నారు. అయితే ఒకే రాష్ట్రంలో ఒకే కులంలో రెండు రిజర్వేషన్లు కొనసాగడం దేశంలో ఎక్కడ కూడా లేదు ఒక్క ఆంధ్రప్రదేశ్ లోమాత్రమే వాల్మీకి సమాజం రెండు రిజర్వేషన్లు గా కొనసాగుతున్నారు . అఫీషియల్ రికార్డు ప్రకారం వాల్మీకి సమాజం 1871 నుంచి 1956 వరకు ఎస్సీ రిజర్వేషన్లో



ఉన్నాము కానీ 1956 తర్వాత వాల్మీకి సమాజాన్ని రెండు రిజర్వేషన్లుగా చేయడం జరిగింది దీనివలన వాల్మీకి జాతికి తీవ్రంగా నష్టం వాటిల్లింది 70 సంవత్సరాలు పైగా వాల్మీకి రిజర్వేషన్ సంబంధించిన విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయం అన్నిరకాలగా నష్టాన్ని వాల్మీకి సమాజం నష్టపోయింది ధీనా స్థితిలో ఉన్నారు. దేశా వ్యాప్తంగా వాల్మీకి సమాజం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లో ఉన్నారు కావున మా వాల్మీకి సమాజం పై దయవుంచి మా రిజర్వేషన్ పునరుద్ధరణ అయ్యే విధంగా చట్ట సభ లోక్ సభ లోకానీ రాజ్య సభలో కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి మా వాల్మీకి రిజర్వే షన్ ప్రస్తావన తీసుకువచ్చి చట్ట సభల్లో చట్ట బద్ధత అయ్యే విధంగా కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.

### ఎనిమిది జిల్లా ల్లోని వాల్మీకులకు

## ఎస్టీ రిజర్వేషన్ కల్పించండి

### వీఆర్ఎస్ అధ్యక్షుడు బోయ లక్ష్మీనారాయణ

**గోరంట్ల ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జిఎం శేఖర్ తో కలిసి విజయవాడలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోయ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వాల్మీకి సమాజం రెండు రిజర్వేషన్లుగా కొనసాగుతున్నా రు. 5 జిల్లాల్లో ఎస్టి లగాను మరియు 8 జిల్లాల్లో బిసి లు గాను కొనసాగుతున్నారు. అయితే ఒకే రాష్ట్రంలో ఒకే కులంలో రెండు రిజర్వేషన్లు కొనసాగడం దేశంలో ఎక్కడ కూడా లేదు ఒక్క ఆంధ్రప్రదేశ్ లోమాత్రమే వాల్మీకి సమాజం రెండు రిజర్వేషన్లు గా కొనసాగుతున్నారు అఫీషియల్ రికార్డు ప్రకారం వాల్మీకి సమాజం 1871 నుంచి 1956 వరకు ఎస్సీ రిజర్వేషన్లో ఉన్నాము కానీ 1956 తర్వాత వాల్మీకి సమాజాన్ని రెండు రిజర్వేషన్లుగా చేయడం జరిగింది దీనివలన వాల్మీకి జాతికి తీవ్రంగా నష్టం వాటిల్లింది 70 సంవత్సరాలు పైగా వాల్మీకి రిజర్వేషన్ సంబంధించిన విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయం అన్నిరకాలగా నష్టాన్ని వాల్మీకి సమాజం నష్టపోయింది ధీనాస్థితిలో ఉన్నారు. దేశా వ్యాప్తంగా వాల్మీకి సమాజం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లో ఉన్నారు కావున మా వాల్మీకి సమాజం పై దయవుంచి మా రిజర్వేషన్ పునరుద్ధరణ అయ్యే విధంగా చట్ట సభ లోక్ సభ లోకానీ రాజ్య సభలో కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం దృష్టికి మా వాల్మీకి రిజర్వేషన్ ప్రస్తావన తీసుకువచ్చి చట్ట సభల్లో చట్ట బద్ధత అయ్యే విధంగా కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు.



### ఇస్లాం ధర్మం మరియు సైన్స్ పరిశోధనలు పిల్లల మనోవికాసానికి

## ఎంతగానో దోహదపడతాయి

**- టిడిపి సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్**

**అయేషా సిద్ధిఖా ఉర్దూ పాఠశాలలో ఆకట్టుకున్న ఇస్లాం ధర్మ,సైన్స్ ఫెయిర్ ప్రదర్శన**

**హొళగుంద ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** విద్యార్థుల మనోవికాసానికి ఇస్లాం ధర్మం మరియు సైన్స్ ఫెయిర్ లు ఎంతగానో దోహదపడతాయని తెలుగుదేశం పార్టీ సిబిఎన్ ఆర్మీ యువ నాయకుడు ముల్లా మోయిన్ అన్నారు. హొళగుంద మండల కేంద్రంలోని స్థానిక ఈ బీసీ కాలనీలో గల ఆయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు అబూబక్కర్ ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సైన్స్ ఫెయిర్‌లో విద్యా ర్థులు పలు ఆసక్తికరమైన ఎగ్జిబిట్లను ప్రదర్శిం చారు. బయోడైవర్సిటీ అండ్ కన్సర్వేషన్, సైన్స్ అండ్ టెక్నాలజీ, జీర్ణ వ్యవస్థ,రక్త ప్రసరణ వ్యవస్థ, గుండె పనిచేయు విధానం, నాడీవ్యవస్థ వంటి వివిధ ఎగ్జిబిట్లను విద్యార్థులు ఏర్పాటు చేసి ఎంతో చక్కగా వివరించారు. ఈ సైన్స్ ఫెయిర్ కు విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు, మండల కేంద్రంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆసక్తిగా అందరూ తిలకించారు. వాటికి సంబంధించిన విశేషాలను చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రంతో పాటు హోం సైన్స్ విభాగాల్లో రూపొందించిన పరికరాలు, నమూనాలు, వాటి పనితీరును విద్యార్థులు వివరిం చారు. సైన్స్ ఫెయిర్ కు వచ్చిన ప్రతి ఒక్కరు అయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్ల ప్రదర్శన, విద్యార్థులు ప్రాజెక్టులను వివరించడాన్ని సైన్స్ ఫెయిర్ కు హాజరైన ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. విద్యార్థులకు ఇలాంటి జ్ఞానాన్ని అందిస్తున్న అయేషా సిద్ధిఖా ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల నిర్వాహకులను, ఉపాధ్యాయులను, ప్రశంసించారు. ప్రవక్త మహమ్మద్ చూపిన మార్గమంతా సైన్స్ పైనే ఆధారం-సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ సైన్స్ ఫెయిర్‌లో మదరస విద్యార్థులు ప్రవక్త మహమ్మద్ అనుసరించిన మార్గమంతా సర్వ మానవాళికి సైన్స్‌తో ముడిపడి ఉందని వాటిని విద్యార్థిని విద్యార్థులు ఎంతో చక్కగా వివరించటం గొప్ప విషయ మని పాఠశాల ప్రధానోపాధ్యా యులు అబూబకర్, తెదేపా సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### మామిడి రైతులకు...

## ఫ్రూట్ కవర్ రాయితీలు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండలంలోని బొమ్మలాటపల్లి గ్రామంలో మామిడి రైతులకు రాయితీతో అధిక దిగుబడి కొరకు మామిడిలో ఫ్రూట్ కేర్కే ఆక్టివిటీ ఫుడ్ కవర్స్ గురించి ఉద్యాన అధికారి శైలజ క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి శైలజ మాట్లాడుతూ మామిడి పిందె దశ నుంచి నిమ్మకాయ లేదా గోలి సైజులో ఉన్నప్పుడు ఈ ఫ్రూట్ కవర్లో దొరకడం వలన ఫ్రూట్ మంగు మచ్చలు కాయల రంగు మామిడి టెంక పురుగు పండు ఈగ వివిధ పురుగులు తెగుళ్ళు నుండి రక్షణ ఇచ్చి మంచి నాణ్యమైన దిగుబడి వచ్చే విధంగా తోడ్పాడుతుంది అలాగే చెక్క గుజ్జుతో తయారు అయిన పేపరు కాయకి మంచి లక్షణాలు ఉంచి చెడు లక్షణాలు తీసివేస్తుంది. ఈ సంచి ఉండటం వలన ఎటువంటి క్రిమి కీటకాలు పండ్లను నాశనం చేయకుండా ఉంటుంది. పురుగు మందులు వాడకం తగ్గుతుంది తెలిపారు . ఈ ఫ్రూట్ కవర్స్ కూడా ప్రభుత్వ రాయితీ 50 % తో ఒక రైతుకు రెండున్నర ఎకరాల వరకు పదివేల కవర్లకు రెండు రూపాయలు చొప్పున 20000 ఖర్చు అయితే దానికి 10000 రూపాయలు రాయితీ వర్తిస్తుందని . మ్యాంగో ఫ్రూట్ కవర్ పథకానికి మరియు ఇతర వివరాల కొరకు రైతులు రైతు సేవ కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రైతులు వెంకట్ రెడ్డి ,కుల్లారెడ్డి , కేకే అగ్రహారం మాజీ సర్పంచ్ గోవింద రెడ్డి, రైతు సేవ సిబ్బంది నవ్య, నదియా, అమర్నాథ్ తదితర రైతులు పాల్గొన్నారు .






### ముగిసిన బీసీ కార్పొరేషన్....

## రుణాల ఇంటర్వ్యూలు

**సి.బెళగల్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు బీసీ కార్పొరేషన్,కాపు కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్లకు, ఇంటర్వ్యూ జరిగాయి ఈ ఇంటర్వ్యూలకు మండలంలోని పోలకల్, కొత్తకోట బెళగల్ గ్రామాలలో గల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్యాంక్ మేనేజర్లు అలాగే బెళగల్ మండల పరిధిలో గల కెనరా బ్యాంక్ మేనేజరు, ఈ ఇంటర్వ్యూలలో పాల్గొని అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలో దాదాపుగా 622 మంది దరఖాస్తు చేసుకోగా,నేడు ఇంటర్వ్యూలకు పోలకల్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు దరఖాస్తుదారులు 51 మంది హాజరయ్యారని, మా బ్రాంచ్ కు 13 యూనిట్లు మంజూరు కాగా,11 బిసి, 01 కాపు రెడ్డి,01 ఈడబ్ల్యూఎస్ మంజూరు అయ్యాయని బ్రాంచ్ మేనేజర్ ఆసిఫ్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ కు 22 మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారని, 3 దరఖాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు వారివి అందాయని, మా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు 14 యూనిట్లు మంజూరు కాగా,13 బీసీ,01 ఈడబ్ల్యూఎస్ యూనిట్లు మంజూరు అయ్యాయని బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. మొత్తంగా సిబెళగల్ మండలంలోని 622 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, పోలకల్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్కు 51, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కొత్తకోటకు 40 సి.బెళగల్ గ్రామంలో గల కెనరా బ్యాంక్, మరియు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు 125 దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని ఎంపీడీవో రాణెమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు.






## పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ డొనేట్ చేసిన జయన్న

**గుంతకల్లు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ : –** పదవ తరగతి లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు పరీక్షల పై ఆందోళన వద్దు అంబేద్కర్ గురుకుల పాఠశాల హిందూపురం లో పదవతరగతి విద్యార్థులకు సరస్వతి పూజ మరియు ఫేర్ వెల్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ప్రిన్సిపాల్ మధుసూదనరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా గుంతకల్లు లోని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న మరియు రిటైర్డ్ అధ్యాపకులు శబరయ్య మరియు రమణ బాబు, హాజరయ్యారు. జయన్న విద్యార్థులకు మోటివేషన్ స్పీచ్ ఇస్తూ సమస్యలు ను సవాళ్లు గా స్వీకరించి కష్టపడి ఇష్టపడి చదివి మంచి మార్కులు తో పాస్ అయితే మంచి భవిష్యత్తు ఉంటుంది , పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఒత్తిడిని వీడి ప్రశాంతంగా ఉండాలని అప్పుడే మీరు మంచి ఉత్తీర్ణత సాధించేందుకు అవకాశం ఉంటుంది అని చెప్పారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు క్రమశిక్షణ కు మారు పేరు మంచి విద్య మంచి వసతులు కల్పిస్తున్నారు. మీరు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. మేము అడిగిన వెంటనే పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ డొనేట్ చేసిన జయన్న కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు జయన్న ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజునాథ్, అధ్యాపకులు మారుతి, పవన్, సురేష్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రమాదంలో మృతి చెందిన ఉప్పలపాడు గ్రామ వీఆర్ఏ
## తలారి రాముడు కుటుంబానికి న్యాయం చేయాలి : సిఐటీయు

**డోన్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** డోన్ డివిజన్,అవుకు మండలం,ఉప్పలపాడు గ్రామంలో భూ సర్వేలో భాగంగా విధులు నిర్వహిస్తూ విద్యుత్ ప్రమాదానకి గురై మృతి




చెందిన ఉప్పలపాడు గ్రామ విఆర్ఎ తలారి రాముడు (56) కుటుంబానికి న్యాయం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, ఎపి.గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం డోన్ డివిజన్ నాయకులు టి.రామచంద్రుడు,ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి బి.రామనాయుడు,డోన్ మండల ఉపాధ్యక్షులు శివశంకర వరప్రసాద్, సహాయ కార్యదర్శి రంగయ్య డిమాండ్ చేశారు.ఈ మేరకు మంగళవారం డోన్ ఆర్డీవో కార్యాలయం నందు డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.అంజన్ బాబు గారికి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అవుకు మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో భూ సమగ్ర సర్వేలో భాగంగా సోమవారం భూములను సర్వే చేసేందుకు రెవెన్యూ సిబ్బందితో కలిసి వెళుతున్న సమయంలో తలారి రాముడు భుజంపై ఉన్న భూములను కొలతలు కొలిచే ఇనుప పరికరం రోవర్ పొలంలో క్రిందకు వేలాడుతున్న విద్యుత్తు తీగలకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందేనన్నారు.తలారి రాముడు ఉప్పలపాడు గ్రామంలో గత 30 సంవత్సరాలుగా గ్రామ రెవెన్యూ సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు.అతనికి భార్య తలారి లక్ష్మీదేవి,ఒక కుమారుడు,ఇద్దరు కుమార్తెలు సంతానం ఉండగా వారిలో కుమారుడు రవి కుమార్,కుమార్తె రాజేశ్వరి పుట్టుకతోనే వికలాంగులని వారు జీవితాంతం మంచానికే పరిమితం అని ఆవేదన వ్యక్తం చేశారు.కావున తలారి రాముడు కుటుంబంలో ఒకరికి తక్షణమే ఉద్యోగం ఇవ్వాలని,50 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని,అదేవిధంగా విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతున్నా పట్టించుకోక నిర్లక్ష్యంగా వ్యవహరించి తలారి రాముడు మృతికి కారకులైన విద్యుత్ అధికారులపై సమగ్ర విచారణ జరిపించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డోన్,ప్యాపిలి విఆర్ఎలు రవికుమార్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

### నంద్యాల 13 ,20 వార్డులలో పర్యటన
## నిర్వహించిన ఎన్.ఎం.డి ఫిరోజ్

**నంద్యాల ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** నంద్యాల వార్డు పర్యటనలో భాగంగా స్థానిక 13 వ వార్డు,నాగులకట్ట ,టెక్కె,భరత్ మాత టెంపుల్ వీధి , 20 వ వార్డు లలితనగర్ నందు








నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పర్యటించి ప్రజలు అడిగి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని త్రాగునీరుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వార్డులలో కృంగిపోయిన కరెంటు స్తంభాలు వేలాడుతూ కరెంటు తీగలు వీధీ దిపాలు లేక రాత్రుల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వర్షం పడితే ఇళ్ల మధ్యలో వర్షపు నీరు నిల్వ ఉండటంపార్క్ మొత్తం కంపతో నిండిపోవడం కంప చెట్లు ఏపుగా పెరగడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని. అందుకే మన ఊరు మన బాధ్యత అను కార్యక్రమంలో భాగంగా ఎన్ఎండి ఫిరోజ్ 13 ,20 వార్డులలో పర్యటనకు చేరుకోవడంతో వార్డు నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఎండి ఫిరోజ్ వార్డు మొత్తం ఇంటింటికి తిరిగి ప్రజలను నేరుగా కలుసుకొని వాళ్ళ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ వార్డులో ఉన్న వివిధ సమస్యలను ఎన్ఎండి ఫిరోజ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఎన్ఎండి ఫిరోజ్ ఏళ్ల తరబడిగా నెలకొన్న కఠిన సమస్యల గురించి ప్రభుత్వ అధికారులతో అక్కడికక్కడే చర్చించి వాటిని త్వరతగతిన పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయ్యాలని రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో 13 వ వార్డు ఇంచార్జి మధు సాయి 20 వార్డు ఇంచార్జి సుంకన్న వెంకటేశ్వర్లు రాధాకృష్ణ మునియార్ ఖలీల్ కామిని మల్లికార్జున దీపక్ రెడ్డి బాల వీరయ్య రుద్ర తోటరామయ్య రాంరెడ్డి 41 వ వార్డు టిడిపి నాయకురాలు పద్మ పావని మరియు టిడిపి నాయకులు కార్యకర్తలుప్రజలు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

### కబడ్డీ క్రీడాకారిణి బీరే. కేశవ కుమార్తె బీరే నవ్య ఘనంగా
## సన్మానించిన సమాజ సేవకులు : కేతా లోకేష్

**ధర్మవరం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** పట్టణంలో 16వ వార్డు కౌన్సిలర్ కేతా లోకేష్.కౌన్సిలర్ సహాయ సహకారంతో ఈ నెల 25 మంగళవారం కబడ్డీ క్రీడాకారిణి




బీరే. కేశవ. కుమార్తె బీరే నవ్య. ను సన్మానిస్తున్నట్లు స్వచ్ఛంద సమాజ సేవకులు తెలియజేశారు ఇటీవల రాయచోటిలో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి బాలికల పోటీలలో క్రీడాకారిణి బీరే నవ్య అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినందుకు గాను సత్కరిస్తున్నామని తెలిపారు క్రీడాకారిని నవ్య నవంబర్ 16 నుంచి 20 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరగనున్న పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. అదేవిధంగా బీరే. నవ్య గారికి ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని ఆమెకు భరోసా 16 వార్డ్ కౌన్సిలర్ కేతా లోకేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు శంకర్ యుగంధర్. పోల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలోని పి.హెచ్.సి సూపర్ వైజరి సిబ్బందితో...
## నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై సమీక్ష సమావేశం

**కాకినాడ బ్యూరో ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** కాకినాడ స్మార్ట్ సిటీ మీటింగ్ హాల్ నందు నెలవారి సమీక్షా సమావేశం లో భాగంగా జిల్లాలోని అన్ని పి.హెచ్.సిల సూపర్ వైజరి సిబ్బంది తో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.జె. నరశింహ నాయక్ అధ్యక్షతన అన్ని నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్స్ గురించి రివ్యూ చెయ్యడం జరిగింది. ఎన్.సి.డి. 3.0 సర్వే, అసంక్రమిత వ్యాధులు ఆర్.సి.హెచ్., పి.ఎం.వి.వి.పై, హెచ్.ఎం.ఐ. ఎస్. సీజనల్ వ్యాధులు మరియు సైబర్ నేరాలకు సంబంధించి ఒ.టి.పి హెచ్చరికల గురించి మరియు ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు ఏవిధంగా జరుగుచున్నాయో తెలుసుకొని మరియు అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించారు ఎప్పటికప్పుడు అన్ని యాప్ లలో వివరాలు నమోదు చేయుటను పరిశిలించి నూటికి నూరు శాతం అమలు అయ్యే విధంగా చూడాలని సిబ్బంది సహకారాన్ని కోరుతూ వారికీ తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లాలో ఫీల్డ్ లెవెల్లో ఆశ కార్యకర్తల యొక్క చేయు విదులను గురించి మరియు ఈ ఆశా యాప్ లో అప్లోడ్ చేయవలసిన, ఈ.సీ విజిట్స్, హెచ్.బి.ఎన్.సి. విజిట్స్. ఐ.ఎఫ్ ఏ విటమిన్ అడ్మినిస్ట్రేషన్ వి. హెచ్.ఎస్.ఎస్.డి, వి.హెచ్.ఎస్.ఎన్.సి విధులు నమోదు గురుంచి సమీక్షా సమావేశంలో చర్చించి మరిన్ని సూచనలు చేసి జిల్లాలో మాతృ మరణాలపై, శిశు





వుమరణాలు తగ్గించే దిశగా నివారణ చర్యలు ఎలా చేపట్టాలో తెలియజేసినారు. మాతృ మరణాలు అరికట్టుటలో కమ్యూనిటీ స్థాయి మరియు ఫెసిలిటీ లెవెల్ లో తీసుకోవలసిన మెజర్స్ గురుంచి సూచనలు ఇవ్వడం జరిగినది. ప్రమాదకరమైన పరిస్థితులలో వున్న గర్భవతులు తీసుకోవలసిన జాగ్రద్రలు గురించి గర్భ సమయంలో అన్నీ పరీక్షలు, ప్రమాదకర గర్భిణీ స్త్రీలను గుర్తించి సకాలంలో సంబంధిత ఆసుపత్రికి మెరుగైన ప్రసవ సేవల గురుంచి తీసుకోవలసిన జాగ్రత్తల గురుంచి మరియు ఆసుపత్రి ప్రసవాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని మరియు ఏదైనా ఫీల్డ్ లెవెల్ లో సమాచారం తెలిసినప్పుడు వెంటనే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలి. లో సెక్స్ రేషియో తక్కువ వున్న మండలాలలో సేవ్ గర్ల్ చైల్డ్ అనే నినాదం మీద అవగాహనా మీటింగ్ లు పెట్టి ఫోటోలు, ప్రెస్ క్లిప్పింగ్స్ డెమో సెక్షన్ మెయిల్ కి %జూఎజూఅఎ-ఘుఎఎంఏస్త్రఘఅశ్రీ.ఎశీఎ% పంపించమని తెలియజేసారు. ఈ సమీక్షా సమావేశంలో డా.ఆర్. రమేష్, డి.ఎల్.టి.ఒ, డా. సరిత, డిప్యూటీ డి.ఎం. హెచ్. ఒ, డా. కె. ప్రభాకర్, డి.సి. ఆర్.బి.ఎస్.కె. డా. విల్సన్, ఇన్ చార్జ్ డి.ఎం.ఓ. డా. రాధా కృష్ణ, డి.సి. ఆరోగ్య శ్రీ, కాకినాడ జిల్లా పిహెచ్సి, సూపర్వైజరి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ఆప్కాస్ ను రద్దుచేసి మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్
## కార్మికులను రెగ్యులర్ చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి మల్లికార్జున**

**రాయదుర్గం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఆప్కాస్ విధానాన్ని రద్దు చేయాలని తీసుకున్న నిర్ణయాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఆప్కాస్ విధానాన్ని



రద్దు చేయాలనుకుంటే ముందుగా మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటి జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు. మంగళవారం కార్మికులతో కలిసి ఆప్కాస్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి పోస్ట్ కార్డులను స్థానిక పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డులను పోస్ట్ కారు డబ్బాలో వేసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ, రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోరుగు సేవల కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తుందని, ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తుందని ఆశించిన కార్మికులకు కుటుంబ ప్రభుత్వం చివరకు కార్మికులకు నిరాశ మిగిల్చిందని ఆవేదనను వ్యక్తం చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడంతో కార్మికులు తీవ్రమైనటువంటి ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. గతంలో ఇదే చంద్రబాబు ప్రభుత్వంలో 279 జీవో తీసుకొచ్చి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పజెప్పి ఎంత ఇబ్బందులకు గురి చేశారో ఒకసారి చంద్రబాబు గారు గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. 279 జీవో రద్దు కోసం గతంలో ఏరకంగా అయితే సిఐటి ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలను చేసి ఆ జీవోను రద్దు చేసుకుందామో, అదేవిధంగా ఆప్కాస్ ను రద్దుచేసి మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయకపోతే దానికంటే రెండింతలుగా రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సంసిద్ధం అవుతామని అవసరమైతే, కార్మికులకు నష్టం కలిగించే ఈ ఆప్కాస్ రద్దు విధానంపై చలో విజయవాడ కార్యక్రమాన్ని సైతం చేపట్టడానికి వెనకాడ బోమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారి రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**జగ్గయ్యపేట ఫిబ్రవరి25 సూర్య న్యూస్ :** వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళ శిశు సంక్షమ శాఖ వారు 'బేటి బచావో భేటీ పడవో' ప్రోగ్రామ్ లో భాగంగా



జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలకు బాల్య వివాహాలు మరియు పోక్స్ చట్టాలపై మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి రాజేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా బాలల సంవరక్షణ యూనిట్ 18 సంవత్సరాల లోపు బాల్య వివాహాల చట్టాల పై అవగాహన కల్పించారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వం నెలకు 4వేల రూపాయలు స్పాన్సర్షిప్ క్రింద ఆర్థికసాయం అందించడం జరుగుతుంది. తల్లిదండ్రులు అందరు బాల్య వివాహాలు జరగకుండా చూడాలని అన్నారు.బాల్య వివాహాలు వల్ల ఆరోగ్యపరంగా,మానసికంగా అనేక సమస్యలు వస్తాయని వత్సవాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నంబూరి రాంబాబు అన్నారు. జిల్లా లీగల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ బాలికలు లైంగికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వివరించారు. రామకృష్ణ పోక్సో చట్టం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ రాఘవ, ఐసిడిఎస్ సూపర్వైజర్ బీబీజాని, మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు,ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంతో
## వ్యవహరించాలి

**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ. జయప్రకాష్**

**నెల్లూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మంగళవారం ఏపీయూడబ్ల్యూజే భవన్ నెల్లూరు ప్రెస్క్లబ్ లో జరిగిన స్టేట్స్ స్మాల్ అండ్ మీడియం పేపర్స్ అసోసియేషన్ సామ్నా కార్యక్రమంలో ఆయన



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రానికి ముందు పత్రికా రంగం ప్రజల సంక్షేమం ప్రజల సమస్యలు పరిష్కరించటంతో పాటు స్వతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు అని ఆయన అన్నారు ప్రస్తుతంమీడియా రంగంలో పెను మార్పులు వచ్చాయని నేడు పత్రికారంగం విలేకరులపై కాకుండా యాజమాన్యంపై ఆధారపడటం బాధ కలిగిస్తుందన్నారు. చాలా పత్రికలు ప్రజాసంక్షేమం కంటే ప్రకటనలకే ప్రాముఖ్యత ఇవ్వడం వల్ల అగమ్య పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక పత్రికల ప్రాధాన్యత పెరిగిన వాటికి ఆదరణ కరువైందని ఆయన అన్నారు. విలేకరులు సబ్ ఎడిటర్లు ఫోటోగ్రాఫర్లు వీడియో గ్రాఫర్లు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అందరూ ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో శాసనమండలిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో అన్ని పత్రికలు అన్ని చానలకు సమాన అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. మాజీ సామ్నా జిల్లా అధ్యక్షుడు సర్వేపల్లి రామ్మూర్తి గారికి సంతాపం ప్రకటించారు. అతిథులను నూతనంగా ఎన్నికైన కమిటీని ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు టి.రమేష్ బాబు. ఏపీయుడబ్ల్యుజే జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ రెడ్డి. కోశాధికారి జి హనోక్ సామ్నా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టీ గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**సామ్నా నూతన కమిటీ:-** గౌరవ సలహాదారులు ఎస్ రామారావు, గౌరవ అధ్యక్షులు సింహపురి బాబు,అధ్యక్షులు వేలూరు సుబ్బారావు,ప్రధాన కార్యదర్శి: చక్రం దినేష్ కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ మనోహర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు ఎస్ సురేష్,ఎం శ్రీనివాసులు,ఎస్ మస్తానయ్య, ట్రెజరర్ సునీల్ గవాస్కర్ , ఉపాధ్యక్షులు కె నాగేశ్వరావు, వెంకటేశ్వర్లు, బి సుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులు వినయ్, అక్మల్ తదితరులు ఉన్నారు.

### ఎన్ఎంఎంఎస్ కు సెలెక్ట్ అయిన
## డోన్ పాత పేట హైస్కూల్ విద్యార్థి

**డోన్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** పట్టణం లో పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన ఎన్ఎంఎంఎస్ ఉపకార



వేతనం నకు సెలెక్ట్ అయిన విద్యార్థి బి.శ్యాం కుమార్ కు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాబు, వెంకట రమణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితం పొందవచ్చు అని తెలిపారు. సబ్జెక్టు వారిగా చక్కగా నేర్చుకుని, రీజనింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, వెంకట లక్ష్మీ,రాధ, శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, సుబ్బరాయుడు, మధు సూధన్ రెడ్డి, విజయ కుమార్, సుభాన్, జయసుబ్బరాయుడు, శివన్న, ఆదినారాయణ, సురేష్, రమేష్ , భాను ప్రకాష్ రెడ్డి, భారతి, ముని రాజు, శర్మ, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

## కే.టి.యస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అభినందన కార్యక్రమం

**రాయదుర్గం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన జీ.వనిత ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఈనెల 16 నుంచి 22వ తేదీ దాకా కొల్హాపూర్ శివాజీ విశ్వవిద్యాలయంలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని ప్రతిభ కనబరిచి, మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ శాఖ, రీజినల్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఎస్ఎస్, పూణే ద్వారా సర్టిఫికెట్ పొంది కళాశాలకు తిరిగి వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘురామ మూర్తి అభినందించారు. వనిత ఎన్ఐసి శిబిరంలో పాల్గొనటానికి ఉత్సాహంగా ముందుకు వచ్చి ధైర్యంగా వెళ్లడం మెచ్చుకోదగ్గ విషయమని, తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా దీనికి తోడ్పడిందని కితాబిచ్చారు. ఈ



సందర్భంగా ఎనిమిది రోజుల శిబిరంలో వనిత తన అనుభవాలను చెబుతూ తనకి ఈ శిబిరంలో పాల్గొనడం వలన స్టేజ్ ఫియర్ అనేది మాయమైందని,ఈ క్యాంపులో 12 రాష్ట్రాలకు సంబంధించిన వాలంటీర్లను కలుసుకునే అవకాశం దొరికిందని, అక్కడ చర్చించబడిన అంశాల ద్వారా సమాజంలో ఎలా బ్రతకాలో నేర్చుకున్నానని, ఈ అవకాశం తనకు రావడం చాలా అదృష్టం, ఆనందం అని, తర్వాత కూడా ఇలాంటి అవకాశాలు వస్తే తప్పకుండా వెళతానని చెప్పింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా" శ్రీనివాసులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి నారాయణ జి.కోదండరాములు సి.దొడ్డ నాగప్ప, వృక్షశాస్త్ర అధ్యాపకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొని వనితకు అభినందనలు తెలియజేశారు.

### సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల అబ్జర్వర్‌గా

# పరుశ రాముడు

**కర్నూలు ఫిబ్రవరి 25సూర్య న్యూస్** మార్చి 1 వ తేదీ నుండి 3 తేదీ వరకు తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలోని నలంద కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించబోయే




నాల్గవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల అబ్జర్వర్ గా పరుశ రాముడు నీ నియమించినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దానికి సంబంధించిన ఉత్తర్వులు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతూ షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలో ఉన్నట్టు తెలిపారు. గతంలో ఏషియన్ మరియు వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలలో భారత జట్టు మేనేజర్ గా వ్యవహరించినట్టు కూడా తెలిపారు.

### శివ పార్వతుల కల్యాణ వేడుకలకు

# ముస్తాబైన శైవ క్షేత్రాలు

**జగ్గయ్యపేట ఫిబ్రవరి25 సూర్య న్యూస్ :** నియోజక వర్గంలోని ప్రముఖ శైవక్షేత్రాలు మహా శివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి జరుగనున్న కళ్యాణ వేడుకలకు



ముస్తాబైనాయి.జగ్గయ్యపేట మండలం లోని పావన కృష్ణా తీరంలోని ముక్త్యాల లో శ్రీ భవానీ ముక్తేశ్వర స్వామి కల్యాణ వేడుకలు వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు చేశారు.అలాగే కోటిలింగాల హరిహర క్షేత్రంలో శ్రీ కామాక్షి సుందరేశ్వర స్వామి వారి కల్యాణానికి ఏర్పాట్లు పూర్తయినాయి.ఈ రెండు క్షేత్రాలకు జగ్గయ్యపేట డిపోనుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.తెలంగాణా,ఆంధ్ర రాష్ట్రాల నుండి ఇక్కడకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారు.నందిగామ మండలంలోని దాములూరు కూడలి క్షేత్రంలో సంగమేశ్వర క్షేత్రంలో స్వామి వారి కళ్యాణ వేడుకలకు సర్వం సంసిద్ధం చేశారు.ఇక్కడకు నందిగామ నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.బుధవారం అర్ధరాత్రి జరిగే శివపార్వతుల కల్యాణ వేడుకలు చూసి తరించేందుకు ఆబాల గోపాలం సంసిద్ధమవుతున్నారు.

# పదిలో ఉత్తీర్ణత సాధించాలి

### పరీక్షలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత

**హాలహర్వి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** పది'లో ఉత్తీర్ణత సాధించాలిని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైనఅన్నారు.మంగళవారం హాలహర్వి మండలంలోని ఎస్ఎఫ్ఐ



ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞ వికాసం' పదో తరగతి మోడల్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన కేజీబీవీ పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ నాయకులు బసవరాజు అధ్యక్షతన నిర్వహించిన.ఈ సందర్భంగా కేజిబివి ఏస్ఓ పద్మావతి,మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మైన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలపై అవగాహన కోసం,పబ్లిక్ పరీక్షల పట్ల భయాందోళన చెందకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు.ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువుపై శ్రద్ధ వహించి మంచి మార్కులు సాధించాలని సూచించారు.పరీక్షలు రాసేటప్పుడు ఏమాత్రం భయం వద్దన్నారు.ప్రతి విద్యార్థీ భవిష్యత్తులో ఏదైనా సాధించాలన్నా పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని,ఉన్నత చదువుల్లో మంచి అవకాశాలు వస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ముగిసిన జ్ఞాన జ్యోతి...

# శిక్షణ కార్యక్రమం

**సి.బెళగల్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండలంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, మండలంలో గల అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ





కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే, నేడు ఈ కార్యక్రమం పూర్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థూల కండరాల అభివృద్ధి, సూక్ష్మ కండరాల అభివృద్ధి, క్రమబద్ధమైన ఆలోచన, వర్గీకరణ, సమస్య పరిష్కారం, కొలత, క్రమాన్ని గుర్తించడం, సంఖ్యలను గు ర్తిం చడం, అంకెలతో కూడిక, తీసివేతలు, విని అర్థం చేసుకోవడం , ధ్వని సంబంధిత అవగాహన, కలను వ్యక్తపరచడం, భావోద్వేగాలను గుర్తించడం తదతర అంశాలపై శిక్ష ణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మునిస్వామి ,ఖడ్గం రాజు, ఎంఈఓ జ్యోతి, అంగన్వాడి సూపర్వైజర్లు సుజాత, మల్లేశ్వరి పాల్గొని అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణను ఇచ్చారు.

### పవిత్ర సంగమంలో ఏర్పాట్లను

# పరిశీలించిన ఎమ్మెల్యే వసంత



**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి25 సూర్య న్యూస్ :** ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ప్రాంతంలో శివరాత్రి ఏర్పట్లను మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ పరిశీలించారు. స్నానఘట్టాలకలో, జల్లు స్నానాలకు సంబంధించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కూటమి నేతలతో కలిసి పవిత్ర సంగమ ప్రాంతంలో తిరిగి అధికారులకు పలు సూచనలు చేశారు.

### లేపాక్షి ఆలయ చైర్మన్ కరణం రమానందన్

# సేవలు అభినందనీయం : నియోజకవర్గం ప్రజలు

**లేపాక్షి ఫిబ్రవరి 25సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోనిచోళసముద్రం గ్రామానికి చెందిన రమనందన్ చేస్తున్న సేవలు కుల,మత, రాజకీయ పార్టీలకు అతీతంగా బేష్ గా ఉన్నాయి సమాజ సేవలో ఇప్పుదున్న కలికాలంలో ముందుకు సాగడం అంటే ఎంతో కష్టం వీటన్నిటినీ దాటుకొని ముందుకు సాగుతున్నారు లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్, ఆయన తల్లి పేరున రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి అనేకమైన, సేవా కార్యక్రమాలు, దానధర్మాలు కూడా చేస్తున్నారు ముఖ్యంగా లేపాక్షి లో గర్భవతుల కు ప్రభుత్వ డాక్టర్లు పరీక్షల నిర్వహిస్తున్నారు ఈ విషయమై ఆయన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో దాదాపు ఏడాది నుంచి ప్రతివారం గర్భవతులకు పౌష్టిక ఆహారంగా భోజన సదుపాయం కల్పిస్తున్నారు , అదేవిధంగా హిందూపురం నియోజకవర్గంలో ఏ గ్రామం నుంచి వెళ్లిన తనకు చేతనైన సాయం చేస్తూ ఉన్నారు ఉదాహరణకు లేపాక్షి పంచాయతీ పరిధిలో గల గలిబి పల్లి గ్రామానికి చెందిన చౌడప్ప అనే వ్యక్తి కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు అన్న విషయం తెలుసుకున్న ఆయన వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పి పదివేల రూపాయలను అందించారు, హిందూపురం సీనియర్





రిపోర్టర్ సిద్దు కుటుంబానికి కూడా తన వంతు సహాయం అందించారు, అదేవిధంగా లేపాక్షి గ్రామానికి చెందిన ఓ యువకుడు క్యాన్సర్ తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్నాయన తనవంతు సహాయంగా ఒక నెలకు సరిపడే మందులను కూడా అందించారు ,లేపాక్షి మండలం గాలిబిపల్లి గ్రామ సమీపంలో నిర్మిస్తున్న లక్ష్మి నరసింహ ఆలయం కు లక్షలాది రూపాయలు వెచ్చించి ఆలయం నిర్మాణం గవించారు.దీంతో పాటు లేపాక్షి మండల కేంద్రం లోని కస్తూరి బాయి గాంధీ పాఠశాల సమీపంలో నూతనంగా నిర్మిస్తున్నశివాలయం కు కూడా సహకారం అంద చేస్తా అన్నారు. పేద విద్యార్థులకు కూడా ఎంతోమందికి నగదును, పుస్తకాలు, విద్యాకు అవసరమైన సహకారం అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు, గ్రామాల్లో ఎలాంటి అలయాల ప్రారంభోత్సవలో అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టారు , హిందూపురానికి చెందిన దివ్యాంగ క్రికెట్ ప్లేయర్ కూడా మనోధైర్యం చెప్పి కొంత నగదును అందించారు. ఇలాంటి వ్యక్తి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా ఈ కలికాలంలో ఇలాంటి సేవలు చేయడం ఎంతో అరుదైన విషయం మని ప్రజల చర్చించుకుంటున్నారు ఇలాంటి వ్యక్తి మరోసారి లేపాక్షి ఆలయ చైర్మన్ గా ఉండడంలో కూడా ఎలాంటి సందేహం కూడా లేదు ఎన్నడూ లేని విధంగా 2024, ఈ ఏడాది 2025 లో కూడా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తువున్నారు, లేపాక్షి శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎన్నడూ లేని విధంగా సాంప్రదాయ సంస్కృతిక కార్యక్రమాలు, ఢీ షో ఆర్టిస్టులచే కార్యక్రమాలు తదితర వాటిని కూడా నిర్వహి స్తున్నారు ఆయనే స్వయంగా జిల్లా కలెక్టర్ దగ్గర నుండి నాయకులు వరకు ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ లేపాక్షి ఆలయ విశిష్టతను పెంచే విధంగా తన వంతు కృషి చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తి నే ఆలయ చైర్మన్ గా కొనసాగించాలని నియోజకవర్గం ప్రజలు కోరుకుంటూ ఉన్నారు.

### మహాశివరాత్రి మహోత్సవ ములో భాగంగా పట్టు వస్త్రాలతో కోయిలమ్మ చినబాబు సుధా రాణి దంపతులకు

# పట్టు వస్త్రాలతో సత్కారం






**దేవరపల్లి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో సోమవారం రాత్రి దేవరపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ కొయ్యలమూడి సత్య పార్ధ నారాయణ ప్రసాద్ (చిన్న బాబు) జన్మదినం సందర్భంగా శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత దుర్గ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ, మొక్కపాటి శ్రీనివాస రావు స్వామివారి పట్టు వస్త్రాలతో కొయ్యలమూడి చిన్నబాబు , సుధారాణి దంపతులను సత్కరించి స్వామివారి ప్రసాదం అందించినారు మరియు ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి మహొత్సవాల ఆహ్వాన పత్రిక అందించి నారు.

### నిరుద్యోగులకు ఇచ్చిన హామీలును

# నెరవేర్చాలి : డివైఎఫ్ఐ

**ప్రొద్దుటూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో



చేర్చారు. మేనిఫెస్టోను అమలు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు గుర్రం డేవిడ్ రాజ్, పట్టణ కార్యదర్శి విశ్వనాథ్ లు పేర్కొన్నారు. పట్టణం లోని డివైఎఫ్ఐ కార్యాల యం లో పత్రిక విలేక రులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగుల ఓట్లతో గెలిచి ఇప్పుడు వారిని పట్టించుకోని స్థితిలో లేదు లక్షల మంది యువత చదువులు పూర్తిచేసుకుని ఇతర ప్రాంతాలకు పొట్ట చేత పట్టుకుని వలస వెళుతున్నారు కాబట్టి వెంటనే ప్రతినిరుద్యోగికి నెలకు 3000 నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఎన్నికల ముందు నిరుద్యోగుల ఓట్లతో గెలిచి ఇప్పుడు వారిని పట్టించుకునే స్థితిలో లేరు ఎన్నికల్లో మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారము ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయల్లో ఉద్యోగాలు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో నిరుద్యోగులతో ఉద్యోగాలు వచ్చే వరకు డివైఎఫ్ఐ గా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నం. ఈ కార్యక్రమంలో మేరీకుమార్, ఓబులేసు, మోహన్ పాల్గొన్నారు.

# గండవరంలో రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలు

**కొడవలూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం గండవరం గ్రామంలో జరుగుతున్న శివరాత్రిని పురస్కరించుకొని శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి ఆలయం నందు 22వ తారీకు నుండి ఉత్సవాలు ప్రారంభించబడ్డాయి 28వ తారీకు వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయ నిర్వహకుల సమక్షంలో ఎడ్ల పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలకు పలు జిల్లాల నుండి 9 జతలు ఎడ్లు, వాటి యజ మానులు మరియు వారి ఎడ్లు పోటీలో పాల్గొనుటకు గండవరం హై స్కూల్ నందు నిర్వహించే మైదానంలో పాల్గొన్నారు. గండవరంలో వెలసి ఉన్న శ్రీ గంగా సమేత ఉదయ కాళేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఆలం మాలకొండయ్య సమక్షంలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌర సరఫరా డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, EO శాంతయ్య, మండల కూటమి నాయకులు, మండల ఎంపీడీవో, హెల్త్ సిబ్బంది కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు







### మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్బంగా శ్రీ జ్ఞానప్రసూనాంభికా సమేత శ్రీ కాళహస్తీశ్వరునికి

# పట్టు వస్త్రాల సమర్పణ

**విజయవాడ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** శ్రీ క్రోధి నామ సంవత్సర మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు 2025 ను పురస్కరించుకుని - శ్రీ కాళహస్తిలో కొలువైన -శ్రీ జ్ఞానప్రసూనాంభికా సమేత శ్రీ కాళహస్తీశ్వ ర స్వామి వారికి విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం తరపున ఆనవాయితీ ప్రకారం తేదీ మంగళవారం సాయంత్రం ఆలయ ఈవో కె. రామచంద్ర



మోహన్ పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీ కాళహస్తి ఆలయ ఈవో టి.బాపిరెడ్డి,వేద పండితులు, అర్చకులు విజయవాడ నుండి విచ్చేసిన బృందాన్ని స్వాగతించి, ఆలయ మర్యాదలతో ఆలయం లోనికి తోడ్కొని వెళ్లారు.దేవదేవేరిలకు పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం వేద ఆశీర్వచనం జరిగింది.ఈ కార్యక్రమం లో విజయవాడ ఆలయ స్థానాచార్య శివ ప్రసాద శర్మ, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్త ప్రధాన భూమిక..

### జిల్లా అధికారి ఎస్తేరు రాణి

**గోపాలపురం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** పిల్లల ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్త ప్రధాన భూమిక పోషించాలని జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ జిసిడిఓ ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ ఎస్తేరు రాణి అన్నారు. మంగళవారం మండలంలోని గోపాలపురంలోస్థానిక జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాలలో "జ్ఞాన జ్యోతి" కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు 6వ రోజు శిక్షణ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి జి. శ్రీనివాసరావు, అధ్యక్షతన సమావేశం నిర్వ హించారు. జిల్లా సెక్టోరిల్ ఆఫీసర్ జిసిడిఓ,ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ డి.ఎస్తేరు రాణి మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ పెంచడంలో అంగన్వాడీ కార్యకర్తలు ప్రధాన భూమిక పోషించాలని, 6 రోజులు నేర్చుకున్న యాక్టివిటీస్ ప్రైమరీ స్థాయికి వెళ్ళేటప్పటికి వ్రాయటం, చదవడం నేర్పించాలని తెలిపారు.




అంగనవాడి టీచర్స్ ఎంతో సంతోషంగా, ఆటపాటలతో మనోల్లాసంతో గడిపారని, ప్రతీ అంగన్వాడీ కార్యకర్త ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అంగన్వాడీ టీచర్ శక్తిలా పనిచేయాలని అన్నారు. శిక్షణలో గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ, ఈసీసీ డే, నిర్వహణ, పుట్టినరోజు వేడుక లు నిర్వహణ, బోధనోపక రణాల తయారీ మొదలగునవి నిర్వహణ తీరు, ఆహ్లాదకరంగా ఉందని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ఏ మహేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ మెరపల నాగేశ్వరరావు, ఉచ్చుల బాలాజీ ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ జె వి రమణ, విజయ్ కుమారి, అంగన్వాడీ టీచర్స్, సీఆర్పీలు కొయ్య నాగరాజు, లక్ష్మణ్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నస్యం ఫ్యామిలీతోనే నంద్యాల అభివృద్ధి

### 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు

**నంద్యాల ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్%ఁ% నందమూరి నగర్ వార్డు నందు నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఎంతో





అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారం వచ్చిన కొద్దీ రోజుల లోపే నస్యం ఫ్యామిలీ ఆధ్వర్యంలో వార్డు ఎంతో అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రమణ,జాఫర్, మహేష్,చరణ్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నవరంపాడు పాఠశాలలో ఫేర్వెల్ డే వేడుకలు

**రైల్వే కోడూ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** ఓబులవారిపల్లి చిన్నవరంపాడు కస్తూర్బా పాఠశాల నందు టెన్త్ ఇంటర్ విద్యార్థులకు 6తరగతి నుండి 9వ తరగతి వరకు




చదువుతున్న విద్యార్థులు 10వ తరగతి ఇంటర్ విద్యార్థులకు చార్బల్ డే సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు బాలికలతో పాటు టీచర్స్ నృత్యాలతో తను విందు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంపీడీవో మల్ రెడ్డి సర్పంచ్ కుటుంబ సభ్యులు పెంచలయ్య టిడిపి యువ నాయకులు కోటేశ్వరరావు ఎస్ఎంసి చైర్మన్ నారాయణ ప్రత్యేక అధికారి దీప ఉపాధ్యాయినీలు శ్రావణి కృష్ణవేణి రేవతి ఉపాధ్యాయ బృందం విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విరాళం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప

### దేవాలయ నిర్మాణం కు విరాళం

**రాయదుర్గం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం



కు విరాళం వితరణ చేశారు. మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఆయన స్వగృహంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, వాల్మీకి యూత్ హరీష్ కుమార్ లతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులకు రూ. 5100లు అందజేశారు. గుమ్మగట్ట మండలం ఎస్ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసులు మరో నలుగురు సభ్యులతో కలిసి వాల్మీకి సంఘం అధ్యక్షులను ఆయన స్వగృహంలో కలుసుకొని ఆలయ నిర్మాణం విషయం ఆయనకు వివరించి మీ వంతు సహాయం అందించాలని అందుకు ఆయన సమ్మతించి విరాళం అందించారు. ఈ సందర్భంగా విరాళ అందుకున్న కమిటీ సభ్యులు మాట్లాడుతూ కుల మత రాజకీయాలకు అతీతంగా అడిగిన తక్షణం స్పందించి మీ వంతు సహాయ సహకారాలు అందించినందుకు తమకు ఆనందంగా ఉందని వారు ఆయనకు అభినందనలు తెలిపారు.

## లిడ్కాప్ చైర్మన్ మాణిక్యాలరావును కలిసిన దళిత నాయకులు


**ఎన్టీఆర్ బ్యూరో ఫిబ్రవరి25 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట నియోజకవర్గం దళిత నాయకులు లిడ్కాప్ చైర్మన్ పిల్లి మాణిక్యాలరావును మంగళ వారం కలిశారుఈ



సందర్భంగా మాణిక్యాలరావు మాట్లాడుతూ దళితుల శ్రేయస్ కోసం నిరంతరం శ్రమిస్తానని నియోజకవర్గాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.మీ పరిధిలో ఉన్న ఎమ్మెల్యేతో మాట్లాడి మీ సమస్యల పట్ల ఆ పని పూర్తి అయ్యేవరకు అధిష్టానానికి తెలియజేస్తూ నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీబార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపాగ కాంతారావు, జామ ఆనందరావు, ఆదిమల్ల వెంకన్న, ఇనపనూరుతి రాజు, మల్లెల కొండ, కారుపాటి డేవిడ్, తాటి రామారావు, కటికల అనిల్, అన్నెపాగ కిషోర్ బాబు,మాజీ జెడ్పీటీసీ రాణి, సురేష్, దుర్గారావు, రవి, వీరస్వామి,పవన్ కార్తీక్, ఎమ్మార్పీఎస్ మరియు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పేరాబత్తులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయండి

**బిక్కవోలు ఫిబ్రవరి 25సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం మండల కేంద్రమైన బిక్కవోలు లో ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల



ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా శ్రీప్రజ్ఞ జూనియర్ కాలేజీలో పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత 7 నెలలుగా చేసిన అభివృద్ధిని, రాబోయే రోజులలో చేయబోయే అభివృద్ధిని వివరిస్తూ ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఉమ్మడి తూర్పు,పశ్చిమ గోదావరి జిల్లాల పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర%శీ%కి మొదటి ("1") ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవాల్సినదిగా ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు చింతల రామకృష్ణ అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు మండల ఎన్డీఏ నాయకులు, బిక్కవోలు గ్రామఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై ఆదిదంపతులు

**మహానంది ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :**







మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారు ఉదయం సూర్యప్రభ వాహనంపై, రాత్రి సింహ వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు రవిశంకర్ రవధాని నాగేశ్వర శర్మ, రుత్విక్కులు ఉదయం నుంచి రాత్రి వరకు విశేష పూజలు చేశారు. మహానందీశ్వర స్వామి గర్భాలయంలో విశేష రుద్రాభిషేకం అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. అనంతరం స్థానిక అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు విశేష అలంకరణ చేసి సూర్యప్రభ వాహనంపై చేశారు. రాత్రి మహానంది ఈశ్వర దంపతులు సింహ వాహనంపై కొలువై ఆలయ ప్రాంగణంలో విహరించారు. వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఓం నమో మహానందీశ్వరాయ అంటూ భక్తులు భక్తితో ప్రణమిల్లారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో వై మధు, శశిధర్ రెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని వెంటనే పూర్తి చేయాలి

**రాయదుర్గం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** రాయదుర్గం బీ సీ వై పార్టీ అధ్యక్షులు, రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు మరియు న్యాయవాది గౌని ప్రతాప్ రెడ్డి



ఈ రోజు కొత్తగా నిర్మాణంలో ఉండి అర్ధంతరంగా ఆగిపోయిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు, 17 కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టవలసిన మరియు గత రెండున్నర సంవత్సరాలనుండి కార్యరూపంలో రావాల్సిన 100 బెడ్ ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు.మన అనంతపురం జిల్లా వాసులే ఐన పయ్యావుల కేశవ్ ఆర్థిక శాఖమాత్యులుగా ఉన్నందున వెను వెంటనే నిధుల విడుదల కోసం రాయదుర్గం లో అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరిని కలుపుకొనిపోయి ముఖ్యమంత్రి ని మరియు ఆర్థిక మంత్రివర్యులు ని ఒప్పించి, మెప్పించి వెను వెంటనే రాబోయే రాష్ట్ర బడ్జెట్లో మన రాయదుర్గం అభివృద్ధికి కావలసిన నిధులను విడుదల చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే ప్రభుత్వ ఆసుపత్రి ముందు సెల్ఫీ వీడియో తీసి తనను గెలిపిస్తే తక్షణమే నిధులు తీసుకొని వచ్చి రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నాని ప్రతిన బూనిన విషయం ఆయన గుర్తు చేశారు.

## అంగన్వాడీలలో బోధనాభ్యసన సామాగ్రి ఉపయోగించాలి

### మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

**చిన్న గొట్టిగల్లు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు రోజులు పాటు అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించ బడిన ఎఫ్ ఎల్ ఎన్ మరియు ఈసీసీఈ ఈ శిక్షణ



తరగతులలో మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో చివరి రోజు లో భాగంగా ఏసీడీపీఓ జ్యోతి శిక్షణ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల స్థాయికి అనుకూలమైన బోధన అభ్యసన సామాగ్రి తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అంతేకాకుండా సమర్థవంతమైన బోధనకు TLM ఎంతగానో సహాయ పడతాయని, విషయాన్ని సులభంగా మరియు త్వరితంగా వివరించడానికి వీలౌతుందని అన్నారు.పిల్లలు కూడా ఆహ్లాదకర వాతావరణంలో నేర్చుకోవడానికి ఇష్టపడతారని,అంగన్వాడీలు(పునాది అభ్యసనం)బలోపేతమై విద్యార్థులను అన్ని రంగాల్లోనూ సమగ్రంగా సంసిద్ధులను చేయగలిగితే వారియొక్క పాఠశాల విద్య పురోభివృద్ధికి బాటలు వేసినవారౌతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ టు గోపీనాథ్ ఐసిడిఎస్ సూపర్వైజర్, సుహాసిని డిఆర్పీలు శిరీష భారతి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరకుదురు లో ఘనంగా... శివపార్వతుల కళ్యాణం

**పెదపూడి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కరకుదురు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో



శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ పుంద్రు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సింగినీడి నాగ తిరుపతిరావు మాట్లాడుతూ ఈరోజు శ్రీఅన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది అన్నారు, ఈ కళ్యాణ మహోత్సవంలో కాకర్ల పూడి రాయపరాజు, ప్రాంపుష దంపతులు చే కళ్యాణ మహోత్సవం జరిగిందన్నారు, కరకుదురు గ్రామంలో ఉన్న దేవాలయం సాక్షాత్తు కాశీలో ఎలాగైతే విశ్వేశ్వర స్వామి వెలిసి ఉన్నాడో అదేవిధంగా మా గ్రామంలో ఉన్నారని, ఈ విధంగా గుడి ఉండడం ఎదురుగా తూర్పు వైపున కాశీలో గంగానది ప్రవహిస్తుందో అదేవిధంగా మా గ్రామంలో గుడి ఎదురుగా తూర్పు వైపున గోదావరి నది ప్రవహిస్తుందని, ఈ విధంగా చెప్పాలంటే చిన్న కాశీ గా మా గ్రామాన్ని చెప్పుకోవచ్చు అన్నారు, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శివరాత్రి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగిందన్నారు, శివరాత్రి పురస్కరించుకుని ఈ ఆలయంలో భారీ ఎత్తున అన్న సమారాధన చేయడం జరిగిందని, ఈ కార్యక్రమాలన్నీ చక్కగా జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులను భక్తులను కాశీ విశ్వేశ్వర స్వామి ఎల్లవేళలా గ్రామ ప్రజలను కాచి కాపాడాలని హితకారిణి సమాజం మాజీ డైరెక్టర్ పుంద్రు సత్యనారాయణ అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుంద్రు చంద్రశేఖర సత్యనారాయణ సింగినీడి దత్తుడు , సాన శ్రీను, సాన రాంబాబు, కర్రిడి వీరబాబు, పాతం శెట్టి త్రిమూర్తులు,అడపా పెద్ద, పాతం శెట్టి మల్లేశ్వరరావు, యెండ్ర వీర్రాజు చౌదరి, పాతం శెట్టి రామన్న, అడబాల బుజ్జి,పేకేటి వెంకటేశ్వరరావు, అడపా మల్లేశ్వరరావు, అడపా గోవిందు, మరియు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం


**బిక్కవోలు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం ఊలపల్లి గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో మౌర్య



హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామ టిడిపి నాయకులు తొండాపు సురేష్ కుమార్ రెడ్డి గ్రామ యువ నాయకుడు అశోక్ గ్రామ సర్పంచ్ బందారు రమ్య శివ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా సురేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరానికి సహకరించిన మౌర్య హాస్పిటల్ యజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు రోగులకు ఉచిత మందులు పంపిణీ గావించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ చౌదరి ఎన్డీఏ కార్యకర్తలు పురం కుమార్ మద్దూరి వీరబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కరకుదురులో పంట పొలాలను పరిశీలించిన డీసీ చైర్మన్ సాన

**పెదపూడి ఫిబ్రవరి25 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని కరకుదురు గ్రామంలో నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పంట పొలాలను పరిశీలించిన పెద్దాడ డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు,ఈ సందర్భంగా సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీటి సంఘాలన్నీ ఏర్పడి రైతులకు ఏ విధమైన కష్టం లేకుండా అందరికీ అందుబాటులో ఉండి నీరు అందించాలన్నదే ధ్యేయంగా పనిచేస్తున్నామని, దీనిలో భాగంగా అనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షులు, డిసి మెంబర్లు, నీటి పారుదల శాఖ అధికారులు అందరూ కూడా కష్టపడి పతి ఎకరానికి నీరు అందించాలని రైతులు అందరూ కూడా సుఖసంతోషాలతో ఈ రబీ పంట బాగా పండాలని, రైతులు అందరూ సమయానం పాటించి అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఎకరానికి కూడా నీరు అందించాలన్నదే మా ఉద్దేశం అని, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మమ్మల్ని నియమించడం జరిగిందని, దానిలో



భాగంగా పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో కొద్దిగా నీటి ఎద్దడి ఉందని తెలిసి పరిశీలించడం జరిగిందని, రైతులకు నీటి ఎద్దడి లేకుండా చూడడం జరుగుతుందని పెద్దాడ డీసీ చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు అన్నారు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ కరకుదురు గ్రామంలో చివర భూములకు నీరు అందడం లేదని మాకు కంప్లైంట్ రావడం జరిగిందన్నారు, దాని నిమిత్తం పరిశీలించడానికి రావడం జరిగిందని, ప్రజెంట్ నాన్ టర్న్ నడుస్తుందని రేపటి నుంచి టర్న్ లో రెండు రోజులు పాటు ఫుల్లుగా వాటర్ ఇస్తామని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి ఎకరం ఎండిపోకుండా నీరు అందించే బాధ్యత మాది అని అన్నారు, గ్రామంలో ఇవి చాలా చివర భూములని కాబట్టి పెదపూడి మండలం కైకవోలు గ్రామ రైతులు అందరూ కూడా సహకరించి కింద ఉన్న భూములకు నీరు వచ్చేటట్టు సహకరిస్తే చివర ఉన్న భూములు కి కూడా నీరు అందుతుందని రాయుడు నాగేశ్వరరావు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిసిచైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు, ఇరిగేషన్ అసిస్టెంట్ సునీల్, సాన సతీష్, పాతం శెట్టి రామన్న, పాతం శెట్టి లక్ష్మన్న,నందిగం కృష్ణమూర్తి, ఎరుబండి రాజు, తోటకూర బూరయ్య, పెమ్మనబోయిన వెంకన్న, తోటకూర రాము మరియు రైతులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కామ్రేడ్ మోదుగుల నరసయ్యకు

# విప్లవజోహార్లు

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**మహబూబాబాద్ ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** బయ్యారం మండల సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బాలాజీ పేట సీనియర్ గ్రామ కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోదుగుల నరసయ్య సోమవారం సాయంత్రం హైదరాబాదులో పాముకాటుతో మృతి చెందారు.ఆయన మృతి





పట్ల సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ కామ్రేడ్ నరసయ్య భౌతిక కాయం పై అరుణ పతాకాన్ని కప్పి విప్లవ నివాళు లర్పించారు.అనంతరం కామ్రేడ్ తోకల వెంకన్న అధ్యక్షతన జరిగిన సంతాప సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య. నందగిరి వెంక టేశ్వర్లు. సింగన బోయినరాము మాట్లాడుతూ.కామ్రేడ్ నరసయ్య తల్లి శాంతమ్మ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నది శత్రువుల దాడులను అధిగమించి తప్పుడు కేసులు బనాయించిన జైలు జీవితాన్ని గడిపి ఉద్యమంలో కొనసాగుతుదృఢంగా నిలబడ్డాది. ఈక్రమంలో తల్లి వారసత్వంగా కామ్రేడ్ నరసయ్యవిద్యార్థి దశ నుండి విప్లవద్యమాలకు ఆకరిస్తుడై సిపిఐ ఎంఎల్ పార్టీలో సభ్యునిగా చేరి ఈ ప్రాంతంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో ముఖ్య భూమిక పోషించాడు. నూతనంగా ఏర్పడ్డ బాలాజీ పేట గ్రామపంచాయతీకి కరోబార్గా నిజాయితీగా పనిచేస్తూ. యువజన రంగంలో చురుకైన పాత్రను పోషించాడు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ విప్లవ రాజకీయాలను అణువణువునా జర్నించుకున్న వ్యక్తి కామ్రేడ్ నరసయ్య పార్టీని ఎవరు విమర్శించిన ప్రశ్నించి న ఎదురు తిరిగి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి నికార్సైన విప్లవ పార్టీ సభ్యుడిగా కొనసాగాడు.ఆయన మరణం వారి కుటుంబానికి కాకుండా పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరం లోటుగా భావిస్తున్నాం. కామ్రేడ్ నర్సయ్యకు మరొకసారి జోలర్పిస్తూ వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలుపుతున్నాం.ఈ కార్యక్రమంలో గుడిపోయిన రమేష్. సింగర్ బోయిన సునీత ఎర్రమళ్ళవెంకన్న.కొత్త రామదాసు.ఎర్రమళ్ళపెద్ద వెంకన్న నిమ్మరబోయిన సహదేవ్.ఈడ బోయిన వీరభద్రం.సుగుణ భూక్యనాగేశ్వరరావు. ఏర్ని సురేష్ వేపాకుల రాజు. చెక్కల వెంకన్న. ఖుషిని జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా, షర్మిల పై అవాకులు చవాకులు పేలితే

# చూస్తూ ఊరుకోం

**ఇంకొక్కసారి సోనియా గురించి మాట్లాడితే**

**రోజా, సతీష్ రెడ్డి ఇళ్లను ముట్టడి చేస్తాం**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక**

**పులివెందుల ఫిబ్రవరి25సూర్య న్యూస్:** వైసీపీ నాయకులకు దమ్ముంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి కాంగ్రెస్ అనే పదం తీసి వేయాలని. వైయస్ జగన్ తినే ప్రతి



మెతుకు మీద సోనియా పేరు ఉంటుందని తిన్నింటి వాసాలు లెక్కపెట్టడం వైసీపీ నాయకులు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేలూరు శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ పై వైసీపీ నాయకులు సతీష్ రెడ్డి విలేకరుల సమావేశంలో వైయస్ జగన్ ధైర్యం దమ్ము తెలియాలంటే సోనియా గాంధీ నీ అడగాలని కొంతమంది నాయకులను ఉద్దేశించి మాట్లాడారని వీళ్ళ వ్యాఖ్యలు సోనియా ను కించపరిచేటట్టు ఉన్నాయని సోనియా గాంధీని విమర్శించే స్థాయి వీళ్లది కాదు అని వేలూరు శ్రీనివాసరెడ్డి విమర్శించారు. స్థాయినీ గురించి మాట్లాడితే సొంత కుటుంబ సభ్యులను చంపించి ఆ మరణాన్ని కూడా రాజకీయంగా వాడుకునే నీచ స్థాయి జగన్ దని. దేశం కోసం ఉగ్రవాదుల చెరలో ప్రాణాలు కోల్పోయిన మొక్కు వోని దీక్షతో ప్రజాస్వామ్యం పట్ల నిలబడింది సోనియా గాంధీ అని అన్నారు. మాటిమాటికి సోనియా గాంధీ పేరుని ప్రస్తావిస్తున్న నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా అవకాశం వచ్చిన తృణప్రాయంగా తిరస్కరించిన మహోన్నత వ్యక్తి సోనియా అని వేలూరు తెలియజేశారు. వైసీపీ నాయకులు అంతా కన్ను మిన్ను ఎరగకుండా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నుండి కాంగ్రెస్ అనే పదం తొలగించాలని వేలూరు డిమాండ్ చేశారు. జగన్ ధైర్యం గురించి అందరికీ తెలుసు అని పట్టుమని పది నిమిషాలు కూడా అసెంబ్లీలో ఉండలేకపోయారని కేవలం 11 సీట్లు ఇస్తే హోదా ఎలా ఇస్తారని తనతో ఉన్న ఎమ్మెల్యేలను ముందు గౌరవించి మాట్లాడాలని జగన్ కు హితవు పలికారు. తాను వెళ్లకపోతే మిగిలిన ఎమ్మెల్యేలను కూడా వెళ్ళనీయకుండా ఒంటెద్దు పోకడ పోవటం ప్రజా సమస్యల మీద ప్రభుత్వాన్ని నిలదీయాల్సి వస్తే ఆ సందర్భంలో వైసీపీ సభ్యులు లేకపోవడం ప్రజాస్వామ్యం పట్ల వైసీపీ నాయకులకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో ఇట్టే ప్రజలకు అర్థం అవుతుందని ఆయన అన్నారు.

## లాజిస్టిక్స్ కమిటీ సభ్యునిగా రావాడ నాగు

**పెదపూడి ఫిబ్రవరి 25సూర్య న్యూస్** పెదపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన రావాడ నాగు నీ మార్చి 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు లాజిస్టిక్స్ కమిటీ సభ్యునిగా నియమించినట్లు అధిష్టానం లేఖను విడుదల చేసింది రావాడ



నాగు ప్రస్తుతం అనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త గా చురుకైన పాత్ర పోషిస్తు న్నారు ఇప్పుడు లాజిస్టిక్ కమిటీ సభ్యునిగా నియమితులు అవ్వడంతో జనసేన కార్య కర్తల్లో కొత్త ఉత్సాహం రేకెత్తింది రావాడ నాగు కి జనసేన కార్యకర్తలే కాక ఎన్డీఏ కూటమి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ తరపున చనిపోయిన వారి....

# కుటుంబలకు 1,40,000/ రూపాయల ఆర్థిక సహాయం

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని ఉళ్ళగడ్డ పోడు గ్రామానికి చెందిన ఏనుగుల దాడిలో మరణించిన వంకాయల దినేష్ కుమార్ కి ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా 100000 రూపాయలు అందజేసిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ చేతుల మీదుగా అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అంత్యక్రియలకు



ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా బుడుగుంట పల్లి పంచాయతీ ఎస్టి కాలనీకి చెందిన తుపాకుల మణెమ్మ కి 20,000 మరియు అదే గ్రామానికి చెందిన తిరుపతి చెంగల్రాయుడు కి 20.000 తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు చనిపోయిన వంకాయల దినేష్ కుమార్ తుపాకుల మణెమ్మ, తిరుపతి చెంగల్రాయుడు భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, చిట్వేల్ మండల యువ నాయకులు గుత్తి నరసింహ పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం

**హిందూపురం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** నేడు మహాశివరాత్రి పండుగ సందర్భంగా, హిందూపురం పట్టణ పరిధిలోని శ్రీకంఠపురంలో ఉన్నటువంటి శ్రీకంటేశ్వర స్వామి దేవాలయంలో జరగబోవు ఆకు పూజ, రుద్రాభిషేకం, ప్రాకారోత్సవం తదితర కార్యక్రమాలకు వైసీపీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి ని ఆహ్వానించిన ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి .ఈ కార్యక్రమంలో నాగరాజు, నరసరాజు, అశ్వర్థ, గోపి, సురేష్, మంజునాథ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగులు సమయ పాలన

# పాటించాలి:మున్సిపల్ చైర్మన్

**హిందూపురం ఫిబ్రవరి 25సూర్య న్యూస్** స్థానిక హిందూపురం పురపాలక సంఘం కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం నందు మునిసిపల్ చైర్ పర్సన్ డి .ఈ. రమేష్



ఫిట్టర్లు ,వాటర్ మెన్ లతో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని తెలియజేశారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న వర్కర్ల హాజరు పట్టికను పరిశీలించి, అందరూ తమ విధులను భాధ్యతగా నిర్వర్తించాలని, సమయపాలన పాటించాలని, రానున్నంది వేసివి కాలం కనుక నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని వార్డులలో వాటర్ లీకేజ్ లను అరికట్టి నీటి సమస్యలు లేకుండా చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ జనార్ధన్, టీడీపీ నాయకులు దుర్గా నవీన్, ఫిట్టర్లు మరియు వాటర్ మెన్ లు పాల్గొన్నారు.

## ఉచిత కంటి అద్దాలు...

# సద్వినియోగం చేసుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు**

**పులివెందుల ఫిబ్రవరి25సూర్య న్యూస్:**

జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రవణప్ప సత్రం, రవీంద్ర నాథ్ ఉన్నత



పాఠశాలలు మరియు బ్రాహ్మణ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం గల వారిని గుర్తించడం జరిగింది. అలా గుర్తించబడిన దృష్టి లోపం గల విద్యార్థిని లకు మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారం తో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, రామచంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేసే కంటి అద్దాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అలాగే దృష్టి లోపం నివారణ కొరకు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యం గా ఉంటూ, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఆశా కార్యకర్త రమీజ , వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వై కోట గుండాల కోన శివలింగేశ్వరుని...

# దర్శనాన్ని బంద్ చేసిన ప్రభుత్వం

**ఏనుగుల దాడితో ముప్పు పొంచి ఉందని ప్రజలంతా సహృదయంతో అర్థం చేసుకోవాలన్న -తాసిల్దార్ శ్రీధర్ రావు**

**రైల్వే కోడూరు ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట డివిజన్ ఓబులవారిపల్లి మండలం 25వ తేదీన తెల్లవారుజామున సుమారు రెండు గంటలక



సమయంలో వైకుంఠ రిజర్వుడ్ ఫారెస్ట్ నందు గల గుండాల కొన నుంచి తలకోనకి వెళ్లే ప్రస్తానందు దారి తప్పిన ఏనుగులు సమూహం రైల్వే కోడూరు మండలం ఉల్లగడ్డ పోడు గ్రామం మరియు కేబుల్ గుంటుపల్లి హరిజనవాడకు చెందిన భక్తులు ఆధారికొండ శివరాత్రి సందర్భంగా తలకోనకు దైవదర్శనముకు వెళ్తుండగా వారిపై ఏనుగుల సమూహం దాడి చేయడం జరిగిందని ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తుల మృత్యువాత పడ్డారని ఇద్దరు తీవ్రమైన గాయాలతో ఉన్నారని కావున ప్రజలంతా సహృదయంతో అర్థం చేసుకుని ప్రభుత్వం నిషేధించింది కనుక ఎవరు వెళ్లరాదని ఏనుగుల సమూహం అటవీ ప్రాంతంలోని సంచరిస్తున్నందున ప్రజలకు ప్రమాదం తలెత్తే అవకాశం ఉందని ఎమ్మార్వో శ్రీధర్ రావు ప్రజలకు ప్రకటన ద్వారా తెలిపారు.

## మంచి చదువుతోనే సంస్కృతి, సాంప్రదాయాలు

# మెరుగుపడతాయి

**మున్సిపల్ చైర్మన్ డి. ఈ. రమేష్ కుమార్**

**హిందూపురం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** స్థానిక హిందూపురం పురపాలక సంఘం పరిధి లో 5వ వార్డు నందు అజీజియా ఉర్దూ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు




సమావేశ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగనాయకులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ ప్రత్యేక అతిథి గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ పిల్లలను ఉద్దేశించి చక్కటి మార్గదర్శనం చేసి, చదువుల వల్ల సంస్కృతి, సాంప్రదాయాలు మెరుగుపడతాయని పదవ తరగతి విద్యార్థులు మార్చిలో జరిగే పరీక్షల్లో అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని పిల్లలను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, 29వ వార్డు ఇంచార్జ్ అజ్మతుల్ల, పాఠశాల కమిటీ చైర్మెన్ నూరుల్లా ఖాన్, భోధన, బోధనేతర ఉపాద్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత మాజీ ఎమ్మెల్యే రంగనాయకులు

# కుటుంబాన్ని పరామర్శించిన వేణు రెడ్డి

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 25సూర్య న్యూస్** స్థానిక హిందూపురం మాజీ ఎమ్మెల్యే దివంగత రంగనాయకులు సతీమణి ఈశ్వరమ్మ స్వర్గస్తులైనారు.ఈ సందర్భంగా ఆమె



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుమారులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపిన వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డివాళులర్పించిన వారిలో కౌన్సిలర్లు మద్దన జయప్ప, మహేష్ గౌడ్, నాయకులు రామకృష్ణా రెడ్డి, శివా రెడ్డి, బండి రాము, గోవింద రెడ్డి, సడ్లపల్లి శబరిష్ రెడ్డి, కురుబ శ్రీనాథ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విచక్షణారహితంగా పురుగుమందులు వాడరాదు

**గోపాలపురం ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** రైతులు విచక్షణారహితంగా పురుగుమందులు వినియోగించవద్దని కలవచర్ల కృషి విజ్ఞాన కేంద్రం కీటక విభాగ శాస్త్రవేత్త విజయ ప్రసాద్ తెలిపారు. పొలం పిలుస్తుంది. కార్యక్రమం జగన్నాధపురం, భీమోలు గ్రామాలలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో సమావేశానికి శాస్త్రవేత్త విజయ ప్రసాద్ మాట్లాడుతూ రైతులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. పంటల సాగు విధానంలో సమగ్ర సస్యరక్షణ, అతి ప్రధానం అని రైతులు మిత్ర పురుగులను సంరక్షించుకుంటూ అధికారులు శాస్త్రవేత్తల సలహాలను పాటిస్తూ వ్యవసాయం చేయాలని కోరారు. ఎప్పుడైతే పైరును ప్రతిరోజు పరిశీలిస్తామో పైరు ఆరోగ్యం మీద అవగాహన పెరుగుతుందని, ఆర్థిక నష్ట పరిమితి స్థాయి దాటే సమయంలో మాత్రమే సస్రక్షణ చర్యలు చేపట్టాలని, ఏదో ఒక మూలన కొంతమేర పురుగులు తెగుళ్ల వల్ల నష్టం వాటి ల్లినపుడు కంగారుపడి అధిక ధరలకు పురుగు మందులు, ప్రకృతిలో సహజంగా దొరికే వేప పిండి, వేప నూనె వంటి ఉత్పత్తులను వాడి పురుగులను నియంత్రించవచ్చని



తెలిపారు. సమగ్ర సస్యరక్షణలో ఏర పం, జీవ నియంత్రణ కారకాలను, పొలంగట్లపై కలుపు నివారణ చేపట్టాలని, లింగాకర్షక బుట్టలు, దీపపు ఎరలు పెట్టీ పురుగులపై నిఘా ఉంచాలని, పర్యావరణ కాలుష్యం తగ్గించుటతోపాటు రైతుకు సాగు ఖర్చును తగ్గిస్తూ ఆరోగ్యవంతమైన పంటను పండించడానిక నికర ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి రాజారావు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను ప్రతి రైతు సేవా కేంద్రంలో ఇస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్తులో పథకాలు లబ్ధి పొందడానికి అవకాశం ఉంటుందని, పొలం ఉన్నటువంటి ప్రతి ఒక్క రైతు ఆధార్ రైతు సేవ కేంద్రం కు తీసుకొని వెళ్లాలని ఒక రైతుకు ఎన్ని రెవెన్యూ గ్రామాలలోనూ, ఎన్ని మండలాలలోను, ఎన్ని జిల్లాల్లో పొలం ఉన్నప్పటికీ ఏదో ఒక రెవెన్యూ గ్రామంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు.ఉధ్యాన శాఖకు సంబంధించి తుంపర్ల సేద్యం, శాశ్వత పందిరిలో కూరగాయలు వేసుకునే రైతులకు రాయితీలు ఉన్నాయని,ఈపథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారి రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు సుజాత, ఉష , దేవరపల్లి ఉద్యాన విస్తరణాధికారి వివేక్, పలువురు రైతులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 26 ఫిబ్రవరి, 2025

## నంద్యాలలో గ్రాండ్ సైన్స్ కార్నివల్ – శాస్త్రవేత్తల ప్రేరణ

**నంద్యాల ఫిబ్రవరి25 సూర్య న్యూస్ :** పట్టణం NGO కాలనీలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా జిల్లా Dr మంజునాథ సీనియర్ సైంటిస్ట్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ కార్నివల్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా సైంటిస్ట్ Dr మంజునాథ మరియు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే అన్వేషించే అభిలాష ఉండేదనీ ఆ అభిరుచి ఇవాళ తనని ఈ రోజు ఒక ప్రముఖ సైంటిస్ట్ గా నిలిపిందని తెలిపారు అలాగే"చిన్నారుల మెదడుల్లో శోధించు – సాధించు" అనే తత్వాన్ని పెంపొందిస్తూ విజ్ఞానం ద్వారా శోధనలు చేస్తూ, భవిష్యత్‌ను నిర్మించుకునేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రన్నారు.ఈ సైన్స్ ఫెస్టులో విద్యార్థులు వివిధ విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టులను రూపొందించి, వాటి ప్రాముఖ్యతను స్వయంగా వివరించడం ఎంతో అభినందనియమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి పాఠశాలలో నిర్వహించాలని పిలుపునిచ్చారు. "శాస్త్ర విజ్ఞానం మాత్రమే భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేయగలదు, కొత్త అవకాశాలను అందించగలదని %ణతీ% మంజునాథ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం, సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థుల విజేతలకు బహుమతులను అందజేస్తూ, "ఈ చిన్నారులు శాస్త్ర పరిశోధనల పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ, భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ డాక్టర్ .యాకుబ్ , కరెస్పాండంట్ ఇషాక్ వలి ,%ూూూఖూహీూ% జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి వివిధ పాఠశాలల కరెస్పాండెంట్స్ , హుస్సేన్ ,మొయిన్ , షాహీంషా వలి, హుస్సేన్ బాషా, ఉత్తేజ్ ,ఖాజాహుస్సేన్ , మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాటుసారా రహితంగా "అనంత" జిల్లాను తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

**అనంతపురం :** అనంతపురం జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు. మంగళవా రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నవోదయం 2.0 పై జిల్లా ఎస్పీ పి.జగదీష్, జా యింట్ కలెక్టర్ శివ్ నారా యణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటుసారాను నిర్మూలించ డానికి ప్రభుత్వం నవోద యం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించిందని, క్షేత్రస్థాయిలో అధికారులంతా ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. అనంతపురం జిల్లా కర్ణాటక ప్రాంతానికి అంతర్రాష్ట్ర సరిహద్దు కలిగిన జిల్లా అని, ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీలు మరింత పదును పెట్టి పక్కాగా పనిచేయాలని ఆదేశించారు. నవోదయం 2.0పై డివిజన్, గ్రామస్థాయి సమావేశాలను వచ్చే నెల రోజుల్లోపు నిర్వహించాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నాటుసారా వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్ప్రభావాలను వివరించాలని, నాటుసారా సేవించడం వల్ల కలిగే ప్రమాదాలపై ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. రెండు నెలల పాటు నిర్వహించే ఈ కార్యక్రమం అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో ఐడి మద్యం పీడిత గ్రామాల జాబితాను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించగా, ఏ కేటగిరీలో 24 గ్రామాలను, బి కేటగిరిలో 44 గ్రామాలను, సి కేటగిరిలో 36 గ్రామాలను గుర్తించడం జరిగిందని, ఆయా గ్రామాల్లో నాటుసారాను నిర్మూలించి ప్రభుత్వ లక్ష్యం చేరుకునేలా పనిచేయాలన్నారు. నాటుసారా నిర్మూలనపై క్షేత్రస్థాయిలో తనిఖీలు జరగా లని, సమావేశాలను జాగ్రత్తగా నిర్వహించాలని, సమస్యాత్మక సమావేశాలకు ఎస్హెచ్ఓలు హాజరు కావాలన్నారు. గుర్తించిన ఏ, బీ, సీ కేటగిరీల గ్రామాలపై దృష్టి పెట్టాలని, జిల్లాను, రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రతి ఒక్కరు పని చేయాలని ఆదేశించారు. గతంలో గతంలో నాటుసారా తయారు చేసే వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో నాటుసారా తయారీపై డ్రోన్ ల ద్వారా తనిఖీలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో నాటుసారా నిర్మూలన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అనంతరం నవోదయం 2.0 పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ, తదితరులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్ మునుస్వామి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జడ్పి సిఈఓ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరం మేరకే గిడ్డంగుల ఏర్పాటు

**అనంతపురము :** రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు ధాన్యాన్ని నిల్వ చేసుకోవడానికి వారి అవసరం మేరకు గిడ్డంగులు ఏర్పాటు చేసినట్లు ఐసిఎం. ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యాం కుమార్, గిడ్డంగుల మేనేజర్ ఖాన్ తెలిపారు. మంగళవారం




రాచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సభ్యులకు నగరంలోని ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ ఆవరణలో ఐసీఎం మరియు గిడ్డంగి నియంత్రణ అభివృద్ధి వారి అధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారిని అరుణ కుమారి మాట్లాడుతూ సహకార సమృద్ధిలో భాగంగా ఎంపిఎఫ్సి గోడౌన్ లను, కంప్యూటరీకరణ, కామన్ సర్వీస్ సెంటర్లు, జనరిక్ మెడిసిన్స్ మొదలయిన సేవలను మన పిఎసిఎస్ ద్వారా అందిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేయడం ద్వారా సంగ అభివృద్ధిలో భాగం కావాలని తెలియజేశారు. రైతులు వివిధ రకాల పంటల సాగు సమయంలో అధికంగా పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు వచ్చేంత వరకూ నిల్వ చేసుకొనేలా అవకాశం కల్పించి రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కలిసి గిడ్డంగులను నిర్మించడం జరిగిందన్నారు. బహిరంగ మార్కెట్లో ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరలకు అమ్ముకొని నష్ట పోకుండా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిడ్డంగులు ఏర్పాటు చేయడం వల్ల మంచి ప్రయోజనం చేకూర్చుతుందని, కావున రైతులందరూ ఈ విషయాన్ని గమనించి గిడ్డంగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచనపల్లి సహకార సంఘం సొసైటీ సిఈఓ శ్రీనివాస్, సహకార సంఘం పిఐసి అసిస్టెంట్ రిజిస్ట్రార్ రోషన్ జమీర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై గళం విప్పడం కొరకే ప్రతిపక్ష హూదా కోరాం

### వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి

**పులివెందుల ఫిబ్రవరి25సూర్య న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో ప్రతిపక్ష హూదా కోరడానికి కారణం ప్రజల సమస్యలపై గళం విప్పడానికే అని వైయస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి మంగళవారం పులివెందుల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్సీపీ పార్టీ తరపున ప్రతిపక్ష హూదా కోరడానికి ప్రధాన కారణం టీడీపి పార్టీ సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు హామీలు ఇచ్చి పూర్తిస్థాయిలో వాటిని అమలు చేయడంలో విఫలమైందని వాటిపై ప్రజల తరపున గళం విప్పడం కోసమే నేడు వైయస్సార్సీపీ ప్రతిపక్ష హూదా కోరుతున్నదని అన్నారు. వైయస్సార్సీపీ ప్రతిపక్ష హూదా కోరగా అసెంబ్లీ తిరస్కరించినప్పటికీ అదే విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకు వెళ్ళగా కోర్టు వివరణ ఇవ్వమని అసెంబ్లీ స్పీకర్ కు నోటీసు పంపి నాలుగు నెలలు అవుతున్న నేటికీ సమాచారం కోర్టుకి ఇవ్వకపోవడం వాళ్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ప్రతిపక్ష హూదా ఇవ్వడానికి కుదరదని కోర్టుకు స్పీకర్ సమాధానం ఇస్తే కోర్టు తెలిపిన విధంగా మా పార్టీ నాయకుడు మేము నడుచుకుంటామని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హూదా



ఇవ్వకపోతే అసెంబ్లీలో ప్రజల సమస్యలపై చర్చించడానికి అవకాశం తక్కువగా ఉంటుందని దానివల్ల ప్రజలు పూర్తిస్థాయిలో నష్టపోతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 175 అసెంబ్లీ సీట్లు 25 పార్లమెంటు సీట్లు ఉంటే మొదటి స్థానంలో కానీ లేక రెండవ స్థానంలో ఉన్న ఏకైక పార్టీ వైయస్సార్సీపీ పార్టీ అని ఇంత ప్రజాదరణ కలిగిన పార్టీ దేశం మొత్తం మీద ఎక్కడ లేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు నమ్మకం ఉన్న నాయకులు అంటే ఒకటి జగన్మోహన్ రెడ్డి రెండవది పవన్ కళ్యాణ్ అని వీరు తప్ప చంద్రబాబు నాయుడు పైన ప్రజలకు నమ్మకం లేదని అధికారం కోసం పవన్ కళ్యాణ్ ను వాడుకొని నేడు పవన్ కళ్యాణ్ ని పిచ్చివాడిని చేసి ఆడిస్తున్నారని ఇది పూర్తిస్థాయిలో పవన్ కళ్యాణ్ పార్టీకి నష్టం కలగజేస్తుందని ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ మేలుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు జరిగేలా చంద్రబాబునాయుడు పైన ప్రతిపక్ష హూదాను తీసుకొని ప్రశ్నిస్తేనే ప్రజలకు పవన్ కళ్యాణ్ పై నమ్మకం ఉంటుందని అన్నారు. కూటమి నాయకులు అసెంబ్లీలో ప్రజల పక్షాన పూర్తిస్థాయిలో చర్చిస్తున్నామని వాటినే అమలు చేస్తున్నామని అంటున్నారు తప్ప సామాన్య ప్రజలకు వారు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో పూర్తిస్థాయిలో విఫలమైనారని అన్నారు.

## గుండెపోటుతో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మృతి

**హొళగుంద ఫిబ్రవరి 25 సూర్య న్యూస్:** మండలంలోని ముద్దటమాగి గ్రామంలో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ కురువ గాదిలింగ (35) మృతి చెందాడు. మృతుడు గాదిలింగ భార్య




విశాలాక్షి ఫీల్డ్ అసిస్టెంట్ గాను పనిచేస్తుందని అయితే గత కొద్ది రోజులుగా తన భార్య బదులు మృతుడు గాదిలింగ విధులు నిర్వహిస్తున్నారని, ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సంబంధిత ఏ పీ ఓకు ఫిర్యాదు చేయగా ఆయన ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షికి నోటీసులు జారీచేశారని, అయితే ఏపీఓ ఇచ్చిన షోకాజు నోటీసు వల్లే ఆయన మృతి సంభవించిందని దీనిపై ఏపీఓపై చర్యలు చేపట్టాలని ఫీల్డ్ అసిస్టెంట్ విశాలాక్షి మరియు బంధువులు ఏ పీ ఓ తీరుపై స్థానిక ఎంపీడీవో విజయాలతో కు వినతి పత్రాన్ని అందించారు. అయితే దీనిపై ఎంపీడీవో విజయ లలితను వివరణవచ్చిన ఫిర్యాదును పరిశీలించి వాస్తవ విషయాలను దర్యాప్తు చేస్తామని ఆమె తెలిపారు. అదేవిధంగా ఇదే విషయంపై సదరు ఏపీవో భక్తవత్సల్యం కు వివరణ కోరగా తమపై అధికారుల ఆదేశాల మేరకు నోటీసులు జారీ చేశామని అయితే అది కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ కు మాత్రమే నోటీసులు అందించామని ఇందులో తన ప్రమేయం ఏమీ లేదని చెప్పుకొచ్చారు. అయితే గ్రామంలో మాత్రం కురువ సంఘం నాయకులు మరియు హాలహర్వి జడ్పిటిసి లింగప్ప తదితరులు, కురువ శేషప్ప,కురువ బీరప్ప, చాగప్ప తదితర నాయకులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలి

### సిఐటియూ జిల్లా కార్యదర్శి కేపి నారాయణ స్వామి

**హాలహర్వి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్** ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కేపి




నారాయణస్వామి అన్నారు. మంగళ వారం హాలహర్వి మండల కేంద్రంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వద్ద సిఐ టియు మండల కార్య దర్శి కృష్ణ ఆధ్వ ర్యంలో గ్రామస్తులు రైతులతో నిరసనలు చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ లను వేరే బ్యాంకుల్లో విలీనం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.జనరేషన్ ప్రకారం మొబైల్ బ్యాంకింగ్ క్యూఆర్ కోడ్స్ ఇలా అన్ని బ్యాంకులు తీయటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ పనిచేస్తుందని తెలిపారు.ఎన్ని నష్టాలు వచ్చినా ఎదుర్కొని అన్ని బ్యాంకుల దీటుగా నిలబడిందని అలాంటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులను విలీనం చేయడానికి సిఐటియు యూనియన్ వ్యతిరేకిస్తామన్నారు.వేరే బ్యాంకులకు విలీనం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలోనే కొనసాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, సిబ్బంది, సిఐటియు మండల కార్యదర్శి కృష్ణ,ఈరమ్మ రేణుకమ్మ దుర్గాప్ప తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ షెడ్‌తో... పేద ప్రజలకు లబ్ధి

### వాటర్ షెడ్ బస్సుయాత్ర..ప్రాజెక్టు అధికారి వలీ బేగ్

**హాలహర్వి ఫిబ్రవరి 25 సూర్య న్యూస్ :** వాట్ షెడ్ తో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందనిప్రాజెక్టు అధికారి వలిబెగ్ అన్నారు.మంగళవారం హాలహర్వి మండలంలోని




వివిధ గ్రామాల్లో హాలహర్వి,బాపురం మాచనూరు గ్రామాలలో చేపడుతున్న వాటర్ షెడ్ బస్సు యాత్ర ప్రారం భంచీ,వాటర్ షెడ్ నిర్మాణ పనులను ప్రాజెక్టు అధికారి వలిబెగ్,వాటర్ షెడ్ ఐ అండ్ సిబి.ఎస్ గోవిందప్ప వాటర్ షెడ్ జేఈ ఆర్ పురుషోత్తంతో కలిసి పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ దాదాపుగా 10 కోట్లతో హాలహర్వి, బాపురం మచనూరు గ్రామాలలో వాటర్ షెడ్ పనులుజరుగుతున్నాయి.గ్రామాలలో వాటర్ షెడ్ ద్వారా నీటి శాతం పెంచడమే మా యొక్క లక్ష్యంని తెలిపారు.వర్షాభావ ప్రాంతాల్లో నిర్దిష్ట విధానాలతో వాన నీటి సంరక్షణ చేసి భూగర్భ జలాలను పెంచడం వాటర్‌షెడ్ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ పథకం అమలయ్యే ప్రాంతంలో పడే ప్రతి చినుకునూ ఆ ప్రాంతంలోనే భూమిలోకి ఇంకేలా చేయడం.ఇందుకోసం కురిసిన కాస్తంత వర్షం వృథాగా పోకుండా అక్కడికక్కడే అడ్డుకట్ట వేసి నీటిని భూమిలో ఇంకేలా చేస్తారుని తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లికార్జున మాట్లాడుతూ గ్రామాలలో ససస్యములు చేయడం మా లక్ష్యంమని సర్పంచ్ తెలిపారు. solar street Lights–28,పశు వైద్య శిబిరాలు 3 sheeply Goat వైద్యశిఖరాలు–3, పశువుల త్రాగు నీటి తొట్టె – 1నీటి ట్యాంకులు –3, పైపు లైన్స్– 2, solary Grid – 1 పనులు కోసం: విడి రాళ్ళ కట్టలు –1, రాతి చప్పల్లు– 17, గేబియన్ (SMC) – 1 అమృత సరోవర్ –3 చెక్ డ్యామ్స్ – 10, ఫారం పాండు with Mecine -170

**వ్యవసాయ పనిముట్లు:** ఆయిల్ ఇంజన్లు– 84, తైవాన్ స్పేయర్స్ – 146, తార్పాలిన్స్– 58 తైవాన్ స్ప్రేయర్స్ 4 తార్బా అన్సే – 21, PVC పైపులు – 3 టాక్టర్ Impliment–10 హాలహర్వి వాటర్ షెడ్ ద్వారా ఎన్నికైన గ్రామాలకు అందించమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వాటర్ షెడ్ వ్యాసరచన ఫోటోలు నిర్వహించారు.క్విజ్ పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం వాటర్ షెడ్ బస్సు యాత్ర వాహనంలో రైతులకు వీడియో ద్వారా విక్షించి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లికార్జున,టి ఓ రమేష్,వాటర్ షెడ్ సెక్రెటరీ పంపాపతి, జెడ్పీ హైస్కూల్ ప్రధాని ఉపాధ్యాయులు హుస్సేన్ రైతులు,గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు మహా శివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్

సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఎస్పీ విజ్ఞప్తి

శివరాత్రి జాగరణ, తదితర వేడుకలు జరిగే దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు

**అనంతపురం :** అనంతపురం జిల్లా ప్రజలందరికీ లిజిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలోని ప్రతీ ఒక్కరూ సుఖసంతోషాలతో శివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. జాగరణ, శివ పార్వతుల కళ్యాణం, తదితర వేడుకల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శైవ దేవాలయాల వద్ద పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. మహా శివరాత్రి ఉత్సవాలు జరిగే దేవాలయాలు, ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో భాగంగా... తాడిపత్రి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం, జరుట్ల రామలింగేశ్వర స్వామి, కూడేరు సంగమేశ్వర స్వామి, కోనుప్పలపాడు కోన మల్లేశ్వర స్వామి, కంబదూరు మల్లేశ్వర స్వామి, పంపనూరు, కోటంక సుబ్రమణ్యేశ్వర దేవాలయాలు, అనంతపురం మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర స్వామి, తదితర దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా బందోబస్తుతో పాటు ఆయా పరిసరాలలో దొంగతనాలు జరుగకుండా ప్రత్యేక నిఘా వేయాలని ఎస్పీ ఆదేశించారు. మొబైల్ సెక్యూరిటీ హ్యాండ్ హెల్డ్ డివైస్ (పాపిల్లాన్ మొబైల్ డివైస్) ద్వారా అనుమానితులను చెక్ చేయలన్నారు.

# ప్రభుత్వంచే ముక్కంటికి పట్టు వస్త్రాలు సమర్పణ

**శ్రీకాళహస్తి ఫిబ్రవరి 25సూర్య న్యూస్** దక్షిణ కైలాసంగా పేరుగాంచిన శ్రీకాళహస్తి క్షేత్రంలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవదాయశాఖ మాత్యులు ఆనం రామనారాయణరెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధాకారి టి.బాపిరెడ్డి, ఆలయ అధికారులు సంప్రదాయ బద్దంగా సుపథ మండపం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అక్కడ నుంచి మంగళ వాయిద్యాలు, మేళ తాళాల మధ్య పట్టు వస్త్రాలను ఆలయం లోపలకు తీసుకువచ్చారు. అలంకార మండపంలో ఈ పట్టు వస్త్రాలను ఆలయ సంప్రదాయాలతో వేద పండితులకు అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు మంత్రి ఆనం





రామనారాయణరెడ్డికి స్వామి, అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్, దేవదాయశాఖ కమిషనరు రామచంద్రమోహన్, సేవా కమిటీ సభ్యులు రంగినేని చెంచయ్యనాయుడు, విజయకుమార్, కంఠా రమేష్, వాకిచెర్ల గుర్రప్పశెట్టి, మిన్నల రవి, నెమళ్లూరు సుబ్రహ్మణ్యం, కొట్టే సాయి, అనిత, సుమతి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.